సాక్షి 24|7

జనగామ

ఆదివారం 27-8-2017

సై అంటే సై

- 11లో▶

- రసాభాసగా కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ
- కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకుల ఘర్షణ
- ఇరువర్గాలను బుజ్జగించిన పోలీసులు
- అధికారుల తీరుపై విమర్శల వెల్లువ



తమ అభిప్రాయాన్ని తెలిపేందుకు పిలువలేదని కలెక్టర్‌ను నిలదీస్తున్న రైతులు

మట్టి గణపతికి జై..

- ఫొటోలు 8,9లో▶

నిషానీడలో

పల్లెల్లో వెలుస్తున్న బెల్టుషాపులు

- రేయింబవళ్లు విచ్చల'విడి'గా అమ్మకాలు
- మత్తులో జోగుతున్న గ్రామాలు
- 24 గంటలు ఏరులై పారుతున్న మద్యం
- నెలకు రూ.20 కోట్లకు పైగా అమ్మకాలు



పల్లెలు ఒకప్పుడు ఆహ్లాదకర వాతావరణానికి కేరాఫ్ అడ్రస్‌గా ఉండేవి. ఇక్కడి ప్రజలు పండుగలు, శుభకార్యాల సమయంలోనే 'మందు' విందులతో ఎంజాయ్ చేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారింది. పల్లెలన్నీ ప్రతిరోజు మద్యం మత్తులోనే జోగుతున్నాయి. కారణమేమంటే.. గ్రామాల్లో బెల్టు షాపులు వాడవాడకూ వెలుస్తున్నాయి. ఇలాంటి అనధికారిక దుకాణాలతో జిల్లాలో నెలకు రూ. 20కోట్ల పైగా వ్యాపారం జరుగుతుండడం గమనార్హం.

- సాక్షి, జనగామ

- 2లో▶

10 వార్డులు.. 11 షాపులు..



ఈ ఫొటోలో కనిపిస్తోంది రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామం. ఇక్కడ 2,234 మంది జనాభా ఉంది. గ్రామంలో మొత్తం 10 వార్డులు ఉండగా, బెల్టుషాపులు 11 నడుస్తున్నాయి. ఈ పరిస్థితిని చూస్తే ఈ గ్రామంలో ఏ విధంగా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఇదే తరహాలో జిల్లాలోని ప్రతి గ్రామంలోనే బెల్టుషాపులు నడుస్తున్నాయి.







జనగామ | ఆదివారం | ఆగస్టు | 27 | 2017 సాక్షి

పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలి

జనగామ అర్బన్ : విద్యార్థులు చిన్నప్పటి నుంచే పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని వివేకానంద సమితి జిల్లా అధ్యక్షుడు మేకల బాలసిద్ధయ్య అన్నారు. సేవా సమితి ఆధ్వర్యంలో మండలంలోని చీటకోడూరు, పసరమడ్ల గ్రామాల్లో శుక్ర, శనివారాల్లో సంచి గ్రంథాలయాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కో గ్రంథాలయంలో 150 పుస్తకాలు ఉంటాయని ఇందులో ఎందరో మహనీయుల జీవిత చరిత్రలతో పాటు దేశ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన అంశాలు ఉంటాయని వివరించారు. చీటకోడూరు సీపీఎస్ హెచ్ఎం శ్రీనివాస్, పండరీనాథ్ ఆర్థిక సహాయంతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సేవా సమితి కార్యనిర్వహక సభ్యుడు శేఖర్, గ్రామస్తులు భాస్కర్, మహేందర్, బాలనర్సయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

గోదావరి జలాలతో చెరువులు నింపాలి



దేవాదుల కాల్వ పనులను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

బచ్చన్నపేట: మండలంలోని చెరువులు, కుంటలను గోదావరి జలాలతో నింపాలని సీపీఎం మండల కార్యదర్శి గొల్లపల్లి బాపురెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని చిన్నరామన్చర్లలోని మొండికుంట వద్ద గోదావరి కాల్వలను పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కోట్లాది రూపాయలు వెచ్చించి కాల్వలను నిర్మిస్తే నిరుయోగంగా ఉన్నాయయన్నారు. అసంపూర్తి కాల్వలను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బెల్లంకొండ వెంకటేష్, మల్లయ్య, రాంరెడ్డి, శ్రీశైలం, మల్లయ్య, కిష్టయ్య, రైతులు పాల్గొన్నారు.

29న జాతీయ క్రీడా దినోత్సవం

జనగామ అర్బన్: మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈనెల 29న జాతీయ క్రీడాదినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి జీవీ.గోపాల్‌రావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. క్రీడలశాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించబడునని పాల్గొనే టీంలు ఈనెల 28న లోపు 9652197323 నంబరులో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మంగళవారం ఉదయం 9 గంటలకు ధర్మకంచ మినీ స్టేడియంలో పోటీలు ప్రారంభమవుతాయని చెప్పారు.

బేడ బుడిగ జంగాలను ఆదుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మహేష్

బచ్చన్నపేట: బేడబుడిగ జంగాలు వ్యాపారం చేస్తూ సంచార జీవనం కొనసాగిస్తున్నారని వారిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఎంపీపీ పస్తం మహేష్ అన్నారు. శనివారం స్థానిక దుర్గామాత ఆలయంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బుడిగ జంగాలు ఒక్క గ్రామంలోనే ఉంటే జీవనం కొనసాగించలేరన్నారు. అందుకే వారికి ఇల్లు ఉన్న గ్రామంలోనే రేషన్ సరుకులు, పింఛన్ ఇవ్వాలని కోరారు. అనంతరం బచ్చన్నపేట బేడ బుడిగ సంఘం యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సిరిగిరి సారంగపాణి, గౌరవ అధ్యక్షుడిగా పస్తం మహేష్, ఉపాధ్యక్షులుగా సిరాపాటి భీమయ్య, వానరాశి భీమయ్య, కార్యదర్శి పస్తం అయిలయ్య, కోశాధికారి మోతే బంగారును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మధుప్రసాద్, కరుణాకర్, రవీందర్, లక్ష్మీనారాయణ, సారయ్య, మహేందర్, అయిలయ్య, రమేష్, సుధాకర్, దశరథ పాల్గొన్నారు.

‘నిషా’నీడలో

తరిగొప్పుల : అంకుషాపూర్ గ్రామ ముఖచిత్రం



సాక్షి, జనగామ జిల్లాలో మద్యం ఏరులై పారుతోంది. గ్రామాల్లో ఇది మరింత ఎక్కువగా సాగుతోంది. జిల్లాలోని అన్ని గ్రామాల్లో వాడవాడకు బెల్టుషాపులు వెలిశాయి. ఈ దుకాణాల ద్వారా విచ్చల‘విడి’గా మద్యం అమ్మకాలు చేపడుతున్నారు. ప్రభుత్వం గుడుంబాపై ఉక్కుపాదం మోపడం.. బెల్టుషాపులపై ఉదాసీనంగా వ్యవహరించడంతో గ్రామాల్లో విక్రయాలు 24 గంటలూ సాగుతున్నాయి. గ్రామాల్లో మంచినీళ్లు దొరకకపోయినా.. ‘మందు’ మాత్రం లభించే పరిస్థితి నెలకొంది.

నెలకు రూ.20 కోట్ల అమ్మకాలు...

జిల్లాలో 13 మండలాలు 210 గ్రామ పంచాయతీలు, 130 శివారు గ్రామాలు, 169 గిరిజన తండాలు ఉన్నాయి. కాగా, జిల్లా వ్యాప్తంగా 39 మద్యం షాపులు, మూడు బార్లకు లైసెన్సులు ఉన్నాయి. ఆయా షాపులు, బార్లలో నెలకు రూ.20 కోట్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. అయితే గ్రామాలు, కాలనీలతో సంబంధం లేకుండా నెలనెలా అదనంగా మరో రూ.10 మేర విక్రయాలు జరుగుతుండడం విస్మయానికి గురిచేస్తోంది.

జిల్లాలో మద్యం దుకాణాల వివరాలు	
మొత్తం లైసెన్స్ షాపులు	39
బార్లు	03
గ్రామ పంచాయతీలు	210
శివారు గ్రామాలు	130
గిరిజన తండాలు	169
నెలకు రూ.20 కోట్లకు పైగా అమ్మకాలు	

సిండికేట్ దందా...

టెండర్ల ద్వారా మద్యం షాపులను దక్కించుకున్న వ్యాపారుల్లో ఎక్కువ మంది గతంలో ఈ వ్యాపారంలో ఆరితేరిన వారే. వీరంతా సిండికేట్‌గా ఏర్పడి విచ్చల ‘విడి మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తున్నారు. పెంబర్తి నుంచి జనగా మ మండలంలోని అన్ని గ్రామాలకు డోర్ డెలివరీ చేస్తున్నారు. నెలనెలా బెల్టుషాపులకు అమ్మిన మొత్తంలోని లాభా లను వాటాల వారీగా పంచుకుంటున్నారు. ఇదే తరహాలో మండల కేంద్రాల్లోనూ సిండికేట్‌గా మారి మద్యం అమ్మకాలు చేస్తున్నారు.

ఎనీ టైం మందు...

గ్రామాల్లో 24 గంటలు మందును బెల్టుషాపుల్లో అందుబాటులో ఉంచుతున్నారు. జిల్లా, మండల కేంద్రాల నుంచి గ్రామాలకు తీసుకువచ్చి విక్రయాలు జరుపుతున్నారు. గతంలో గుడుంబా అందుబాటులో ఉండడంతో మద్యం తాగేవారి సంఖ్య తక్కువగా ఉండేవి. కొత్త జిల్లా ఆవిర్భావం తర్వాత 249 మంది గుడుంబా తయారీదారులను గుర్తించారు. వారి చేత గుడుంబా తయారీని మాన్పించి ప్రభుత్వపరంగా రుణాలు అందిస్తున్నారు. గుడుంబా తయారీ లేకపోవడంతో ఇప్పుడు మద్యం కొనుగోలు చేస్తున్నారు. దీంతో రాత్రి, పగలు తేడా లేకుండా విక్రయాలు జరుగుతున్నాయి. ఇటు ఎక్సైజ్ అటు పోలీసుల కనుసన్నల్లోనే అమ్మకాలు సాగుతున్న ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. బెల్టుషాపులు, వైన్స్ షాపుల నుంచి నెలనెలా మామూళ్లు చేతులు మారుతున్నట్లు తెలుస్తోంది.

కేసులు నమోదు చేస్తాం...

జనగామ జిల్లాగా అప్‌గ్రేడ్ కావడంతో మద్యం అమ్మకాలు పెరిగిన మాట వాస్తవమే. అయితే మేము బెల్టుషాపులను ప్రోత్సహించడం లేదు. గుడుంబా అమ్మకాలను పూర్తిగా నిరోధించగలిగాం. బెల్టుషాపులపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

- ఆర్.మహిపాల్‌రెడ్డి, ఎక్సైజ్ ఎస్పీ

జనాభా 4,534, బెల్టుషాపులు 7

ఈ ఫొటోలో కనిపిస్తున్న గ్రామం తరిగొప్పుల మండలంలోని అంకుషాపూర్. ఈ గ్రామంలో 4,534 మంది జనాభా ఉంది. గ్రామంలో మెజార్టీగా వ్యవసాయదారులే. ఈ గ్రామంలో 7 బెల్టుషాపులు నడుస్తున్నాయి. ఇక్కడ పోటాపోటీగా మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు.

సెప్టెంబర్ 1న బ్లాక్ డేగా పాటించాలి

- ఉద్యోగులు సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకించాలి
- టీసీపీఎస్ఈఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లింగమూర్తి



బ్లాక్ డే వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

పాలకుర్తి: సెప్టెంబర్ 1 నుంచి సీపీఎస్ విధానం అమలులోకి వస్తున్నందున ఆ రోజు రాష్ట్ర వ్యాప్తంగా బ్లాక్ డేగా పాటించాలని టీసీపీఎస్ఈఏ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగమూర్తి అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మండలంలోని చెన్నూరు జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో బ్లాక్ డే సంబం ధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం అమలుతోనే ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. ప్రభుత్వం తక్షణమే సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ బుచ్చన్న మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రాట్యూటీ, పెన్షన్ అమలు జీఓలను ఇక్కడ కూడా వెంటనే విడుదల చేయాలన్నారు. సీపీఎస్ విధానంతో రాష్ట్రంలో 1.20 లక్షల మంది ఉద్యోగులకు పింఛన్ లేకుండా పోతోందన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా, మండల నాయకులు ఉమాదేవి, చిక్కుడు శ్రీనివాస్, శేషగిరిరావు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

‘నిబంధనలు అతిక్రమిస్తున్న ఆస్పత్రులపై చర్య తీసుకోవాలి’

చిల్పూరు:

నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎస్సీసెల్ నియోజకవర్గ ఇన్‌చార్జి గడ్డమీది సురేష్ జిల్లా వైద్యాధికారులను కోరారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని స్టేషన్ఘన్‌పూర్‌లోని పలు ఆస్పత్రుల్లో నిబంధనలకు విరుద్ధంగా ఆపరేషన్లు, పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండా ఆపరేషన్‌లు, అబార్షన్లు చేయడం, స్కానింగ్, ఆపరేషన్ చేసే వైద్యుడే మత్తు ఇంజక్షన్ ఇస్తుండడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మందుల దుకాణాల్లో ఇష్టారాజ్యంగా ఆపరేషన్ కిట్టులను ఇష్టమైన ధరలకు అమ్ముతున్నారనారను. అధికారులు ఈ విషయంపై స్పందించి ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేయాలని ఆయన కోరారు.

జ్ఞానాన్ని మించిన సంపద లేదు



వేడుకల్లో మాట్లాడుతున్న సోమన్న

జనగామ అర్బన్: ప్రపంచంలో జ్ఞానానికి మించిన సంపద మరొకటి లేదని ప్రజాయుద్ధ నౌక, జూనియర్ గద్దర్ ఏపూరి సోమన్న అన్నారు. పట్టణంలోని గౌతమి జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన ఫ్రెషర్స్‌డే వేడుకలకు ప్రిన్సిపాల్ ఆర్.బ్రహ్మాచారి అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచ స్థాయిలో తెలంగాణ చరిత్ర ఏంటిదో, తెలంగాణలో జనగామ చరిత్ర అలాంటిదేనన్నారు. విద్యార్థులు రాబోయే రోజుల్లో ఉత్తమ ఫలితాలను సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యర్రం హన్మంతరావు, డైరెక్టర్లు గట్లు రాధాకృష్ణ, కృష్ణమూర్తి, యాకస్వామితో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైకు

- ఒకరి మృతి
- మరొకరి పరిస్థితి విషమం



మహేందర్ మృతదేహం

బచ్చన్నపేట: అతి వేగంతో బైకుపై వెళ్తున్న ఇద్దరు ఆగి ఉన్న లారిని ఢీకొన డంతో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివ రాల ప్రకారం.. జనగామ మండలం పెద్దపహాడ్‌కు చెందిన దండు యాద గిరి–అంజమ్మల రెండో కుమారుడు మహేందర్(22) బచ్చన్నపేటకు వచ్చాడు. మహేందర్‌కు మేనబావ అయిన మండలంలోని నాగిరెడ్డిపల్లికి చెందిన పంగుగ కనుకయ్యను కలిశాడు. ఇద్దరు కలిసి జనగామకు వెళ్లి కనుకయ్య భార్య కవితకు మందులు తీసుకొని ఇంటికి వస్తుండగా గుడి చెరువు సమీపంలో ఆగి ఉన్న లారీని వెనుకనుంచి ఢీకొనడంతో ఇద్దరు ఎగిరి పడ్డారు. ఈ ఘటనలో మహేందర్ అక్కడికక్కడే మృతి చెందగా, కనుకయ్యకు తీవ్ర గాయాల పాలయ్యాడు. గమనించిన వాహనదారుల సమాచారం మేరకు 108 వాహనంలో కనుకయ్యను ఆసుపత్రికి తర లించారు. మృతుడు ఆర్‌ఎంపీ డాక్టర్‌గా పని చేస్తున్నాడు. ఘటనా స్థలం వద్దకు ఎస్సై భరత్ వచ్చి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

భర్త, అత్త, ఆడబిడ్డలపై కేసు

రఘునాథపల్లి : వేధింపులకు పాల్పడుతున్నా రని వివాహిత ఫిర్యాదు మేరకు ఆమె భర్త, అత్త, ఆడబిడ్డలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రం జిత్‌రావు శనివారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కంచనపల్లికి చెందిన లడె దర్గాజీ కూతురు శ్రావణిని రెండేళ్ల క్రితం ధర్మసాగర్‌కు చెందిన బూర్గుల శ్రీనివాస్‌కు రూ.16 లక్షలు వరకట్నం ఇచ్చి వివాహం జరి పించారు. ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న శ్రీనివాస్ భార్యతో కలిసి హైదరాబాద్‌లో ఉండేవాడు. ఏడాదైనా సంతానం కలుగడం లేదని భార్య శ్రా వణిని తరచూ కొడుతూ వేధిస్తున్నాడు. ఉద్యోగ రీత్యా ఇటీవల శ్రీనివాస్ బెంగుళూరులో ఉం టుండగా భార్యను ధర్మసాగర్‌లో ఉంచాడు. అత్త, ఆడబిడ్డలు శ్రావణిని మానసికంగా, శారీర కంగా వేధిస్తున్నారు. అంతే కాకుండా బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టుకొని మరో రూ.4 లక్ష లు తేవాలని, కాకుంటే విడాకులు తీసు కోవాలని ఇంటి నుంచి వెళ్లగొట్టారు. దీంతో శ్రావణి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా బాధి తురాలి భర్త శ్రీనివాస్, అత్త మల్లమ్మ, ఆడబిడ్డ లు సుజాత, రజితలపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎంప్లాయ్‌మెంట్ కార్డుల పునరుద్ధరణకు అవకాశం

జనగామ అర్బన్: జిల్లాలో 2000 సంవత్సరం నుంచి 2017 జూలై 31 వరకు గడువు ముగిసిన ఎంప్లాయ్‌మెంట్ కార్డుల పునరుద్ధరణకు అవ కాశాన్ని కల్పిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎన్.త్రినాథరెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్డును పునరుద్ధరణ చేసుకునే వారు ఒరిజినల్ కార్డులతో పాటు రెండు జిరాక్స్ ప్రతులను తీసుకొని ఐబీ క్వార్టర్స్, వడ్లకొండ రోడ్డు జనగామ కార్యాలయంలో సంప్ర దించాలని సూచించారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

స్టేషన్‌ఘన్‌పూర్: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో ఉన్న పెట్రోల్‌బంక్ వెను కవైపు ఉన్న కిన్నెర ఏనెగుట్టపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన శని వారం చోటు చేసుకుంది. సీఐ రావుల నరేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కిన్నెర ఏనె గుట్ట వద్ద మేకలు, గొర్రెలు మేపుతున్న కాపరి అక్కడ ఓ వ్యక్తి మృతదేహం ఉన్న విషయాన్ని గుర్తించి స్థానికులకు, పోలీసులకు సమాచారం అందించాడన్నారు. మృతుడు దాదాపు 40 నుంచి 50 ఏళ్ల వయస్సు కలిగి ఉంటాడని, నలుపురంగు జీన్స్, ఎరుపు, నీలం గళ్ల చొక్కా ధరించి ఉన్నాడని, ఇన్‌షర్ట్ వేసుకున్నా డని, బ్రౌన్ కలర్ బెల్టు, బ్లూ కలర్ స్లిప్పర్స్ ధరించి ఉన్నట్లు చెప్పారు. మృత దేహాన్ని చూస్తే దాదాపు మూడు వారాల క్రితం మృతి చెంది ఉండవచ్చని, గుర్తు తెలియని మృతదేహంగా భావించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నా మన్నారు. అయితే పట్టణానికి శివారులో ఉన్న గుట్ట ప్రాంతానికి వ్యక్తి ఎందుకు వచ్చాడని, ఇది హత్యా, ఆత్మహత్యా అని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ ప్రాంతం లో గతంలో కూడా ఒక వ్యక్తి మృతి చెం దాడని, ప్రస్తుతం మరొకరు మృతి చెందడం చర్చ నీయాంశంగా మారింది.



కిన్నెర ఏనె గుట్టపై ఉన్న గుర్తుతెలియని మృతదేహం

భవన నిర్మాణ కార్మికులకు ఉచిత శిక్షణ

జనగామ అర్బన్: జిల్లాలోని భవన నిర్మా ణ కార్మికులకు కార్మిక శాఖ, జాతీయ నిర్మాణ సంస్థ (న్యాక్) ఆధ్వర్యంలో తాపీ మేస్త్రీ, ఎలక్ట్రిషియన్ రంగాల్లో 15 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు న్యాక్ జనగామ శిక్షణ కేంద్రం ఇన్‌చార్జి వి. శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. శిక్షణ కాలంలో రోజుకు రూ. 300 ప్రోత్సాహకంతో పాటు భోజన వసతి కల్పిస్తామన్నారు. శిక్షణ తర్వాత న్యాక్ ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తామని చెప్పారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 18 నుంచి 45 ఏళ్ల వయస్సు లోపు ఉండా లని, ఆధార్, రేషన్‌కార్డు జిరాక్స్‌తో పాటు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో జనగామ కార్మిక శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 8374524867,9908315314 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

మహంకాళి ఆలయంలో కలెక్టర్ పూజలు



మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీదేవసేన

జనగామ: జిల్లా కేంద్రంలోని గణేష్‌స్ట్రీట్ మహంకాళి యూత్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన గణేష్ మండపంలో కలెక్టర్ శ్రీదేవసేన శుక్రవారం రాత్రి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవరాత్రులు భక్తి శ్రద్ధ లతో పూజలు చేసి జిల్లా సస్యశ్యామలం కావాలని కోరుకోవాలని సూచించారు. అనంతరం సీఐ శ్రీనివాస్‌తో కలిసి డీసీపీ తేజావత్ వెంకన్న ప్రత్యేక పూజలు నిర్వ హించారు.

మరిగడిలో డీపీఓ విచారణ



విచారణ చేపడుతున్న డీపీఓ రవికుమార్

జనగామ: మండలంలోని మరిగడి గ్రామాన్ని కలెక్టర్ ఆదేశాల మేరకు డీపీఓ రవికుమార్ శనివారం సందర్శించి విచారణ చేపట్టారు. గ్రామంలో సర్పంచ్ అందుబాటులో ఉండడం లేదని కోరుతూ గ్రీవెన్‌సెల్‌లో యువకులు రంజిత్, శ్రీకాంత్, చిరంజీవి, ప్రశాంత్, యాకూబ్, సంపత్‌తో పాటు పలువురు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై డీపీఓ సదరు యువకులతో పాటు గ్రామస్తుల వద్దకు వెళ్లి ఆరా తీశారు. పంచాయతీ కార్యదర్శితో పాటు వీఆర్వోలు సర్పంచ్ గ్రామంలో అందుబాటులో ఉండడం లేదని లిఖిత పూర్వకంగా రాస్తే శాఖ పరమైన చర్యలు తీసుకునే వీలు ఉంటుందన్నారు. దీనిపై సమగ్రంగా విచారణ జరుపుతామని వివరించారు. ఈఓపీఆర్డీ కత లప్ప, కార్యదర్శి సాంబయ్య ఉన్నారు.

మట్టి గణపయ్యకు పూజలు



మట్టితో తయారు చేసిన పల్లకి గణపతి

జనగామ: జిల్లా కేంద్రంలోని నెహ్రూపార్కు వాస్తు గణపతి దేవాలయం ప్రాంగణం వద్ద కొలువు దీరిన మట్టి గణపతి ఆకర్షణీయంగా నిలిచాడు. ప్రగతి యంగ్‌మెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 39 ఏళ్లుగా గణపతి నవరాత్రోత్సవాలను నిర్వహిస్తున్నారు. మూడేళ్లుగా మట్టి ప్రతిమలను పూజిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. హైదరాబాద్ దూల్‌పే టలో ప్రత్యేకంగా తొమ్మిది అడుగుల ఎత్తులో పల్లకి గణపతిని తయారు చేయించారు. తమ్మినేని భానుప్రసాద్ ఆధ్వర్యంలో నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు.

'జాక్టో' జిల్లా శాఖ ఏర్పాటు

జనగామ అర్బన్: ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యా చరణ సమితి (జేఏసీటీఓ–జాక్టో) జిల్లా శాఖను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాలు పాల్గొని జిల్లా శాఖను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు జాక్టో నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ అంతం జాక్టో పంతం అని అన్నారు. ఈనెల 28న జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీని నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు. సెప్టెంబర్ 1న సామూహిక సెలవుకు జాక్టో సంపూర్ణ మద్దతును ప్రకటించింది. సమావేశంలో జిల్లా రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి ఏ.నర్సిం హారెడ్డి, టీడీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. ఆంజనే యులు, డీజీటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్ ప్రసాద్, ఎస్‌ఎల్‌టీఏ అధ్యక్షుడు మహ్మద్ అహ్మద్ ఆలీ, టీటీయూ జిల్లా అధ్యక్షుడు వి. పద్మారెడ్డి, టీయూటీఎఫ్ జిల్లా ఉపా ధ్యక్షులు ఎన్. భగవాన్‌రెడ్డి, ఎస్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి వై.అశోక్, ఉపాధ్యక్షుడు ఎస్. సిద్ధిరాములు పాల్గొన్నారు.

'కేజీబీవీ' ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- రేపటి ధర్నాను విజయవంతం చేయాలి



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు, ఉద్యోగులు

జనగామ అర్బన్: సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా సమా నపనికి సమాన వేతనం ఇవ్వకుండా కస్తూరిబా బాలికల విద్యాలయం (కేజీబీవీ) ఉద్యోగులతో వెట్టిచాకిరి చేయి స్తుందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కా ర్యదర్శి ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండ లంలోని చౌడారం కేజీబీవీ పాఠశాల ఆవరణలో శనివారం ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ తీ రును నిరసిస్తూ సోమవారం కలెక్టరేట్ కా ర్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను జ యప్రదం చేయా లని కోరారు. కార్యక్రమానికి టీఎస్ యూటీఎఫ్ బాధ్యులు సుధీర్‌రెడ్డి అధ్యక్షత వహించగా జిల్లా ఉపాధ్యక్షుడు చంద్ర శేఖర్‌రావు, కార్యదర్శి అశోక్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ విజయశ్రీ, సీఆర్‌టీలు పాల్గొన్నారు.

ఒంటికాలుపై నిలబడి ఉద్యోగుల నిరసన

జనగామ అర్బన్: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్క రించాలని కోరుతూ శనివారం ఎస్‌ఈఆర్‌పీ ఉద్యోగులు ఒంటికాలుపై నిలబడి నిరసన చేపట్టారు. మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉద్యోగుల నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరుకుంది. సమ్మెలో అధ్యక్ష, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, అరుణ్‌కుమార్, కార్యదర్శి ఎం.రజిత, కోశా ధికారి మహేందర్, సహాయ కార్యదర్శి జ్యోతి, టీఆర్ఎం రెడ్డి, నమత, కుమార్, అంబిక, లక్ష్మీ, రజియ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

2న జాగృతి కవితాంజలి

జనగామ అర్బన్: తెలంగాణ ప్రాంత అస్తి త్వాన్ని, ఆత్మగౌరవాన్ని తట్టిలేపిన కాళోజీ నారాయణరావు, రాష్ట్ర ఆవిర్భావానికి నాంది పలికిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను పురస్కరించుకొని సెప్టెంబర్ 2న జిల్లా కేంద్రంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కవితాంజలి కార్యక్ర మాన్ని నిర్వహించనున్నట్లు తెలంగాణ విద్యార్థి జిల్లా అధ్యక్షుడు కొత్తకొండ గంగాధర్ అన్నారు. పట్టణంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా 31 జిల్లాల్లో ఆగస్టు 6 నుంచి సెప్టెంబర్ 9 వరకు తెలంగాణ సంస్కృతి, సంప్ర దాయాలపై కార్యక్రమాలను నిర్వహిస్తు న్నామన్నారు. సెప్టెంబర్ 2న నిర్వహించ బోయే కార్యక్రమానికి తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు నందిని సిధ్దారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రచయితల సంఘం అధ్య క్షుడు నాళేశ్వరం శంకర్, తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి పాల్గొంటారని తెలిపారు. సమావే శంలో బీదని మహేష్, పులి రమేష్, కోయ ల్కార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



స్పెషల్ కంప్యూటర్ కోర్సులు

■ **PGDCA, MDTP, హార్డ్‌వేర్, ఇంటర్నెట్ మొ॥** 12, 6 నెలల కోర్సులు 60, 30 రో॥ నేర్పబడును. శిక్షణ తర్వాత Govt(R) సర్టిఫికెట్ ఇవ్వబడును. యువభారత్ కంప్యూటర్స్, వీణాబజార్, చౌరస్తా, HNK. 9346465292. [W-596549]

ITI SEATS

■ **శ్రీసాయితేజ ITI**, జనగామలో ఎలక్ట్రీషియన్ & డ్రాఫ్ట్‌మెన్ సివిల్ ట్రేడ్‌లలో సీట్లు కలవు. అడ్మిషన్లకు చివరి తేది: 28-8-17. ఇదే చివరి అవకాశం. వెంటనే ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్రదించండి. [W-847390]

■ **శ్రీసాయి ఆదిత్య ITI**, జఫర్‌గడ్ రోడ్, స్టే॥ఘన్‌పూర్‌లో ఎలక్ట్రీషియన్ ట్రేడ్‌లో సీట్లు కలవు. అడ్మిషన్లకు చివరి తేది: 28-8-17. వెంటనే ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్రదించండి. ఇదే చివరి అవకాశం. [W-847391]

■ **Ekashila ITI, Jangaon.** Established in 1981. ISO Certified Institutionలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, Diesel Mechanic మరియు Electronic Mechanic ట్రేడ్‌లలో సీట్లు కలవు. అడ్మిషన్లకు చివరి తేది: 28-8-17. అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్ర: 9848470667. [W-847396]

SPOT ADMISSIONS

■ **నర్సింగ్ (ANM), MLT,** అగ్రికల్చర్, ఎలక్ట్రీషియన్, D.O.A, DMIT మరియు Male నర్సింగ్. Q: 10th, ఇంటర్, డిగ్రీ, (O/R) అడ్మిషన్స్. సంప్ర: 9849819819, 9177631014. [W-618491]

EDUCATION

■ **మదీన & నవభారత్ హిందీ పండిట్** కళాశాల, కర్నూలు. 2017-2018 బ్యాచ్ హిందీ పండిట్ మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. Note: మధ్యవర్తులను నమ్మవద్దు. కరస్పాండెంట్ - 8885505185, ప్రిన్సిపల్ - 9642657140. [L-598016]

■ **Inter/Degree One Sitting Direct** 10th B.A/B.Com/M.B.A/M.Com/B.Tech /M.Tech/M.A/M.C.A/B.Sc/M.Sc/B.B.A/ B.C.A/B.Ed/P.hd. Cont: 9966028640 [HA-529]

2017-18 ADMISSIONS

■ **2017-18 Admissions** available in D.Ed, B.Ed, TPT, HPT, ITI (గ్యారంటీ పాస్) Cont: 9533406650, 7416864330. [W-596569]



FOR SALE

■ **451 చ.గ.ల భూమి, ఇల్లు, మెయిన్** ఏరియాలో నో బ్రోకర్స్/ఏజెంట్స్, నిజమైన పార్టీలు కాల్: 9030614149. [WB-21669]



TO-LET

■ **HNK,** శ్రీనివాసనగర్, హనుమాన్ టెంపుల్ ఎదురుగా (లేబర్ ఆఫీస్ వెనుకాల) 2BHK, 3rd ఫ్లోర్ రూ॥ 5500/- 24hrs నీటి వసతి. కిరాయికి ఇవ్వబడును. 9395561655, 9490157175. [W-596574]

HOUSE FOR SALE

■ వరంగల్, దయానంద కాలనీలో 120 గజాల ఇల్లు అమ్మబడును. సంప్రదించండి. సెల్: 8466077855, 9390527855. [W-596617]

■ **2 Adjacent Independent** RCC Old Houses 640 & 520 Sq.Yds. H.No. 5-8-85 with all Amenities for Sale @ Lashkar Bazar, Opp: Gopi Krishna Residency Hanmakonda, Warangal. Ph: 9121002691. [HA-189208]

FLAT FOR SALE

■ **3 BHK Flat available for** Rent. Srinivasa Colony, Behind Sumangali Function Hall, Hanamkonda. Ph: 7893279159, 7396083929. [WA-10970]

FOR SALE

■ **1500 గజాల ల్యాండు with 6 Rooms,** RCC కన్‌స్ట్రక్షన్ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్‌లో గలది అమ్మబడును. RTC బస్టాండ్ దగ్గర, గ్రా&మం॥ వెంకటాపురం (ములుగు). 9390122847, 7675016477, 7095583607. [W-618498]

PLOT FOR SALE

■ **కాజీపేట** దర్గా ప్రక్కన, పక్కా రిజిస్ట్రేషన్ గల 100గ॥ ప్లాటు 4 లక్షలకే అమ్మబడును. మొత్తం ప్లాటు 213 గ॥ (నో బ్రోకర్స్) సంప్ర: 9949304956. [W-618500]

■ **HNK, 100Ft Road** (తులసి బార్ దగ్గర) Two Sides 30' Road, LRS, Clear Title, 50x45, 245 yards Square Corner ప్లాటు అమ్మబడును. సంప్ర: 9700459171. [W-596550]

■ హైదరాబాద్‌లో తక్కువ ధరలో గజం 3350/- రూ.లకే HMDAలో ప్లాట్స్ కలవు. 22 లక్షలకే 2BHKహౌస్ Nr. ఆదిబట్ల, TCS, BELL ఆఫర్ 3 రో॥ మాత్రమే. Ph: 9642151387. [HA-1592]

RENT / LEASE

■ **HNK, కొత్తూరుజెండా - కుమార్‌పల్లి రోడ్డులో** 4 అంతస్థుల New బిల్డింగ్ (Each ఫ్లోర్ 1850 Sq.ft) గలది లాంగ్‌టర్మ్ లీజుకు/అద్దెకు, నర్సింగ్‌హోమ్‌లు /బ్యాంక్‌లకు/ మెడికల్ షాపులకు / స్కూల్స్‌కు / ట్యూటోరియల్స్‌కు / ప్రభుత్వ & ప్రైవేట్ ఆఫీసులకు లీజుకు/ అద్దెకివ్వబడును. సంప్ర॥ 9032473508, Email:renthnk@gmail.com [WA-2258]

కుడా లేఅవుట్ ప్లాట్లకై

■ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి చేసిన కుడా ఆమోదించిన లేఅవుట్ ప్లాట్లకై సంప్రదించండి. సెల్: 9032111600. [W-596556]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన
205/-రూ॥
అదనపు లైను 55/-
రూ॥లు మాత్రమే



టైలరింగ్ శిక్షణ

■ ఏలీము చారిటబుల్ ట్రస్ట్ తరుపున టైలరింగ్ ట్రెనింగ్ నేర్పించబడును. ప్రతి నెల 500 రూ॥లకు నేర్పించబడును. గణేష్‌నగర్, గుండ్ల సింగారం, HNK. జి.వి.పాల్- 9959326844, 9182271092. [W-596573]

CIBIL SERVICES

■ **CIBILకి సంబంధించిన** ఎలాంటి సమస్యలైనా పరిష్కరించబడును మరియు ITR ఫైల్ చేయబడును. ఏకశిల పార్క్ ఎదురుగా, HNK. Cell: 8790207439, 9700914396. [W-596611]

CITY@PEST CONTROL

■ **చెదలు, బొద్దింకలు కొత్తగా కట్టబోయే** బిల్డింగ్‌లకు ట్రీట్‌మెంట్ చేయబడును. Reg.No.1816, 15సం॥ గ్యారంటీ. సంప్ర: City@PestControl. Cell: 9246364485, 9542487565. [W-596602]

ఆక్యుపంక్చర్ / ఆక్యుప్రెజర్ సెంటర్

■ **బేతెస్థ ఆక్యుపంక్చర్/ ఆక్యుప్రెజర్** సెంటర్: మోకాళ్ళ, మెడ, నడుము నొప్పులు & పక్షవాతం మొ॥ నయం చేయుటకు సంప్ర: మల్లికాంబ మనోవికాస కేంద్రం ఎదురు, న్యూబస్టాండ్, HNK. 9908589844. [W-596523]

HARSHA CATERING

■ **Harsha Outdoor Caters if you** ♥ good, Food, you'll ♥ us. Cont: Balasamudram Main Road, Hanamkonda. Contact: Cell: 9392667700, 9848072151. [W-596548]

MOSQUITO SCREENS

■ **దోమల నివారణకై అల్యూమినియం** Musquito డోర్ & విండోస్‌కు సరసమైన ధరలలో బిగించబడును & న్యూ అల్యూమినియం బాత్‌రూం డోర్స్ అమ్మబడును. Sri Raghavendra Marketing, ప్రొ॥ బి.కిషన్- 9849467379. [W-596557]

వాస్తు యోగి

■ **వాస్తు జగతంలో అద్భుతాలను సృష్టించిన వాస్తు** ఎనర్జీ స్కానర్ మరియు లేఖర్ యాంటినా ద్వారా వైజ్ఞానికంగా సరళ వాస్తు సలహాలను ఉచితంగా చెప్పబడును. V.B గణేష్ స్వామి, 8500967548, [W-618496]

యాత్రలు

■ **కావేరి పుష్కరాల సందర్భగా...** శ్రీరంగం, రామేశ్వరం, కన్యాకుమారి, త్రివేంద్రం, శబరిమలై, తిరుపతి. బయల్దేరు తేది: 8th సెప్టెంబర్. 9 రోజులు భోజనంతో 8500/- 9949758499, 8522881919. [W-596610]

■ **2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11** పంచద్వారకలు, 5/9 & 22/9 చారదం, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ కావేరి పుష్కర యాత్ర. 22/9 శ్రీలంక, నేపాల్, కేరళ ట్రిప్స్.. సాయిచరణ్: 93983 36779. [P-872906]

GOLD FINANCE

■ **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : సెల్: 8790783258. [A-8490]

WATER PROOFING

■ **We undertake Water Proofing Slabs/** Bathrooms/ Water Tank, Gronting Works & Materials available. SriSai Engineers Consultancy, Circuit House Rd, HNK. 9492187832, 0870-2566266. [WA-639]

OLDAGE HOME

■ **మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్** పేషెంట్స్‌కి, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి మానసిక శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య భోజనం, వసతి అతి తక్కువ వ్యయంతో సేవలు. సంప్ర: 9346029991, 8520047454, 9391039990. [H-693438]



BUSINESS SERVICES



BUSINESS OFFER

■ కందిపప్పు ఉడికించనవసరం లేదు, చింతపండు పులుసు పోయనవసరం లేదు. కారం, ఉప్పు, సాంబార్ మసాలా అవసరం లేదు. కూరగాయలను సాంబార్ మిక్స్ నీటిలో కలిపి 5-10ని॥ మరిగించి తాలింపు వేయవలెను. తెలంగాణ 10 జిల్లాలకు ఇన్వెస్టర్స్, డీలర్స్ కావలెను. 9700937979. [W-596614]

■ **రూ.3500/-తో ప్రొడక్ట్స్ తీసుకొని** బిజినెస్ చేస్తూ 8500/- పైన సంపాదించుకునే అవకాశం. ప్రతివారం ట్రైనింగ్ ఇవ్వబడును. సంప్ర॥ 9959974159, 9966338626. [W-596605]

■ **తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు** చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

■ **నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్** పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44327 & 91339 39828. [R-171]

HEALTH CARE



ఓజస్వి ఎనర్జీ సెంటర్

■ **పెళ్లి, ఉద్యోగం, అనారోగ్యం, ఆర్థిక సమస్యలు,** వ్యాపార వృద్ధి, కట్టడాలు కూల్చకుండా అడ్వాన్స్ సైంటిఫిక్ వాస్తు సవరణ మరియు ఆరాచెకింగ్, చక్ర హీలింగ్, కలర్ థెరపి, క్రిస్టల్స్ థెరపి, మొ॥వాటిని శాస్త్ర- సాంకేతిక పద్ధతిలో సవరించబడును. సంప్ర: షాప్ నెం.15, 2nd ఫ్లోర్, M.S.రెడ్డి కాంప్లెక్స్, చౌరస్తా, హన్మకొండ. సెల్: 9652566007, 9491013663. [W-596615]

పైల్స్, ఫిస్టులా

■ **పైల్స్, ఫిస్టులా, ఫిషర్ 99.9%** సక్సెస్ for Ladies (ఆపరేషన్ లేకుండా) No Hospitalisation & No Complications. సంప్ర: డా॥ జి.హేమలత, 9491819416, 9440428208. [W-596539]



శ్రీలక్ష్మి ఆక్యుపంక్చర్ క్లినిక్

■ **మోకాళ్ల నొప్పులు, నడుం నొప్పులు,** స్త్రీల ఆరోగ్య సమస్యలు, సయాటిక, షుగర్ వ్యాధులు నయం చేయబడును. మావద్ద ఆక్యుప్రెజర్ & మాగ్నెటిక్ థెరపి నేర్పించి సర్టిఫికేట్ ఇవ్వబడును. సంప్ర॥ సీనియర్ అక్యుపంక్చరిస్ట్, HR చిదిరం శ్రీనివాస్, హనుమాన్ గుడి దగ్గర, బస్టాండ్ రోడ్, HNK. 9959028820. [W-596613]

BODY MASSAGE

■ **Body Massage & Steem Bath** (A Complete Ayurvedic). Service available at your home # Sreeja Men's Parlour. Near: Raj Hotel, HNK. 8106228055. [W-618484]

SEX SPECIALIST

■ **ఆపరేషన్ లేకుండా వరిబీజం, అర్షమొలలు,అంగస్తంభన,** శీఘ్రస్కలనం, అన్నిరకాల సెక్స్ వ్యాధులకు చికిత్స చేయబడును. అనుపమ క్లినిక్, డా॥ SK.సర్కార్,D.N.Y.S కొత్తబస్టాండ్ రోడ్, HNK. 9346366031. [WA-3273]

శ్రీ రాజరాజేశ్వర హోమియో క్లినిక్

■ ఎంతటి అసాధ్య వ్యాధులకైనను హోమియో చికిత్సకై సంప్ర॥ 28 సం॥ల Exp. Dr. Ch. జితేందర్, BHMS, శ్రీ రాజరాజేశ్వర హోమియో క్లినిక్, Opp: న్యూబస్టాండ్, HNK. 9849117394. [W-618387]



■ **కోహినూర్ సెక్యూరిటీ సర్వీసెస్,** హన్మకొండ, కాజీపేట, వరంగల్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (స్త్రీ/పు), ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. సంప్ర: 8142017304, 7097709695. [W-596542]

■ **I-IV విద్యార్థులను** 6pm- 8-30pm వరకు చదివించుటకు అనుభవజ్ఞులైన Lady Tutors కావలెను. శరత్ ట్యుటోరియల్స్, గోపాలస్వామి గుడి దగ్గర, వరంగల్. సెల్: 9949202402. [WA-3584]

■ **ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉద్యోగ అవకాశాలు.** Q:10th to డిగ్రీ, ITI P/F, ఫీజు లేదు. పోస్టులు:110. ఈ అవకాశం మొదటి 100 మందికి మాత్రమే. WGL: 9951944771, ఖాజీపేట: 9848131520. [S-615944]

■ **Associated with CDSL వరంగల్** జిల్లాలో GST Suvidha Centre కొరకు సంప్రదించగలరు. WGL: 9441237056, BHPL: 9908889240. [W-596608]

■ **హన్మకొండ చౌరస్తాలోని క్రోని స్పోర్ట్స్** వరల్డ్‌లో కంప్యూటర్ Billing Operator మరియు షాపులో పని చేయుటకు పర్మినెంట్ వర్కర్స్ కావలెను. సంప్ర॥ 9849210696. [W-596612]

■ **Ideaలో పని చేయుటకు** మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అ: 10th & above. సంప్ర: కిషన్‌పుర, HNK. Cell: 9010354884. [W-618497]

■ **GNM నర్సులు మరియు ఆయాలు** కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, Opp: L.B. కాలేజి, ములుగు 'X' రోడ్, వరంగల్. [WA-232]

■ **మిత్ర రెసిడెన్సీ(లాడ్జ్) లో పని చేయుటకు రూమ్** బాయ్స్, వెయిటర్స్ కావలెను. రూం+ భోజనం & ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥ 0870-6450999, 9700094562. [W-618495]

■ **విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్** ల్యాబ్‌కు వరంగల్, హన్మకొండ, జనగాంలలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q : డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్+ అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పై ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ✆ 80961 85999, 83675 56999. [B-594]

■ **వికలాంగులకు మాత్రమే. రండి కోర్స్ పూర్తి చేయండి.** జాబ్‌తో వెళ్ళండి. A: 18-35, Q: 10th & Above @Grow Dr.Reddy Foundation క్లాక్ టవర్ Sec'bad. Ph: 9000714503/ 9177787042. [H-693520]

■ **ప్రముఖ కంపెనీలో పని చేయుటకు టెలీ కాలర్స్** (Female No Age Limit), ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. Part Time/ Full Time, మంచి జీతం+ఇన్సెంటివ్ కలవు. ఫోన్: 9908350039 [H-693784]

■ **పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో** ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను. సంప్ర: 9032688849/040-66207272 [H-693227]

■ **Field Service Technicians for a** Reputed co. at Hyderabad. Free Accomodation Qly: ITI/Diploma/ SSC, Salary+Inc @ 9298055992. [H-691254]

WANTED TEACHERS

■ **Wanted Teachers.** English (High School) (VI-X) & Ayahs. Contact immediately. AVANTHI High School, Hunter Road, HNK. Cell: 9666025025. [WA-22889]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి
హన్మకొండ
9505507558
9010144453
వరంగల్
9705748198

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



• జనగామ : 9705346396 • జనగామ అర్బన్ : 9912230123
• బచ్చన్నపేట : 9640758724 • నర్మెట : 9441304499 • తరిగొప్పుల : 9553862984

“ నువ్వు ధైర్యంగా ఒక అడుగు ముందుకు వేస్తే విజయం పది అడుగులు ముందుకు వస్తుంది - రవీంద్రనాథ్ ఠాగూర్

ఆహ్లాదం.. ఆనందం

• మొక్కలతో కళకళలాడుతున్న ఆర్డీఓ కార్యాలయం

జనగామ:

ఆవరణలోకి అడుగిడితే చాలు...చుట్టూ పచ్చదనంతో ఆహ్లాదం..ఆనందం పంచుతోంది రెవెన్యూ డివిజనల్(ఆర్డీఓ) కార్యాలయం. పచ్చని చెట్లు..పూల మొక్కలతో ఎప్పుడూ కళకళలాడుతోంది. ఆకర్షణీయమైన పచ్చని మొక్కలతో కార్యాలయం పచ్చని లోగిళ్లను సంతరించుకుంది. ఆర్డీఓ వెంకట్‌రెడ్డితో పాటు సిబ్బంది నాలుగేళ్లుగా చేస్తున్న కృషిని పలువురు అభినందిస్తున్నారు. జిల్లా నలుమూలల నుంచి ఆర్డీఓను కలిసేందుకు వచ్చే అర్జీదారులు చెట్ల నీడను సేద తీరుతుంటారు. ఇక్కడి వచ్చిన వారు.. నీడపట్టును కూర్చోగానే.. నిద్రలోకి జారుకోవడం ఖాయం.

SUNDAY Special



కార్యాలయం చుట్టూ ఉన్న పచ్చని చెట్లు



చెట్ల నీడన సేద తీరుతున్న దరఖాస్తుదారులు

అందరి కృషితోనే..



ప్రభుత్వం నిర్వహిస్తున్న హరితహారం సద్వినియోగం చేసుకున్నాం. కార్యాలయ ఆవరణలోని నలుదిక్కులా అనేక రకాల మొక్కలను పెంచి పెద్ద చేస్తున్నాం. ఉష్ణోగ్రతలు మండుతున్న సమయంలో ఇక్కడకు వచ్చిన వారు సేద తీరుతుంటారు. అంతటి చల్లదనాన్ని అందించేలా మొక్కలను వృక్షాలుగా పెంచినం. నేటికి వీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. – వెంకట్‌రెడ్డి, ఆర్డీఓ,జనగామ

PUBLIC VOICE

ఓపెన్ టాయిలెట్స్‌ను ఎత్తివేయాలి



జనగామ అర్బన్: పట్టణంలోని కృష్ణకళామందిర్ ఏరియాలో ఉన్న ఓపెన్ టాయిలెట్స్‌ను ఎత్తివేయాలి. దీంతో భరించలేని దుర్వాసన వెదజల్లుతోంది. జనావాసాల మధ్య ఉండటంతో బహిరంగ మల, మూత్ర విసర్జనతో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నారు.

– గాడిపెల్లి మధు, జనగామ

తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి



జనగామ అర్బన్: పట్టణంలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి. మునిసిపల్ అధికారులు గతంలో ఇలానే చెత్తను సేకరించే వారు. ప్రస్తుతం చెత్తను అంతా కలిసి సేకరించి జనావాసాల మధ్య చెత్త డంప్‌లో వేయడంతో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో ప్రజలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందన్నారు. **– కూకట్ల కాశి, జనగామ**

‘మోడల్’ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీపీ



విద్యార్థుల భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ, అధికారులు

జనగామ: మండలంలోని చౌడారం మోడల్ పాఠశాలను ఎంపీపీ భైరగోని యాదగిరిగౌడ్, ఎంపీడీఓ హసీమ్, ఎంఈవో బద్రొద్దీన్‌లు శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం, తాగునీటి వసతి, పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ముందుగా వీరికి ఫిర్యాదు చేయడంతో పాఠశాలకు వెళ్లారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించడం లేదని ఫిర్యాదు చేశారన్నారు. 7.50 క్వింటాళ్ల బియ్యం నిల్వలకు బదులు కేవలం 5.50 క్వింటాళ్లు మాత్రమే ఉన్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. ప్రిన్సిపాల్ ఒంటెద్దు పోకడలతో విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నీళ్ల చారుతోనే సరిపెట్టుకుంటున్నారని మండిపడ్డారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

నర్మెట: మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిభావంతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీఐ కరీముల్లాఖాన్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీల సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. సమావేశంలో ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు, ఉత్సవ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

100 ఏళ్ల చెట్టు నరికివేత



నరికివేసిన వందేళ్ల చెట్టు

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం ఓ పక్క హరితహారంలో భాగంగా మొక్కలు నాటాలని చెబుతుంటే మండలంలోని కొడవటూరులోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో వందేళ్ల చెట్టును నరికివేశారు. ఆలయ పరిధిలో బుకింగ్ కార్యాలయం వద్ద ఉన్న చెట్టు దర్శనానికి వచ్చే భక్తులకు నీడతో పాటు, ఆహ్లాదాన్ని ఇచ్చేదన్నారు. చెట్టు నరికిన ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టడం లేదు. ఇంతకీ ఆ చెట్టును ఎందుకు నరికివేయించారో గ్రామస్తులకు, భక్తులకు అర్థం కావడం లేదు. అక్రమంగా చెట్టు నరికిన ఈఓపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ– ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

మత్స్య సంఘం చైర్మన్ ఎన్నికపై
హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు

గణపురం(భూపాలపల్లి): గణపురం మత్స్య సహకార సంఘం చైర్మన్ ఎన్నికపై అధికార పార్టీ నేతలు బెదిరింపులకు గురిచేస్తున్నారని డైరెక్టర్‌గా గెలుపొందిన మునిగాల కుటుంబ రమేష్ కుటుంబ సభ్యులు శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 21న జరిగిన గణపురం మత్స్య సహకార సంఘం ఎన్నికల్లో 9 మంది డైరెక్టర్లకు ఐదుగురు టీడీపీ సభ్యులు, నలుగురు టీఆర్‌ఎస్‌కు చెందిన డైరెక్టర్లు గెలుపొందారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. టీడీపీ ప్యానల్ నుంచి తాము గెలుపొందామని, టీఆర్‌ఎస్ పార్టీకి చెందిన చైర్మన్‌ను గెలిపించాలని స్పీకర్ అనుచరులు, పోలీసులు బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీకి చెందిన వ్యక్తిని చైర్మన్‌గా ఎన్నుకోవడానికి ఓటు వేయాలని తమపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. తాము వినకపోవడంతో బెదిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్పీకర్ అనుచరులు, పోలీసుల నుంచి రక్షణ కల్పించాలని రమేష్ కుటుంబ సభ్యులు కోరారు.

పాడి-పంట

విజృంభిస్తున్న అగ్గి తెగులు



రాకేష్
మండల ఇన్‌చార్జ్ వ్యవసాయాధికారి



తెగులు సోకి మాడిపోయిన వరిగంటను చూపిస్తున్న రైతు

కొత్తగూడ(ములుగు): వింత వాతవరణ పరిస్థితుల కారణంగా ఏజెన్సీలో అగ్గి తెగులు విజృంభిస్తోంది. మధ్యాహ్నం వరకు ఉక్కబోత సాయంత్రం పలుచటి చినుకులుపడుతూ మబ్బులు ఏర్పడటంతో అగ్గి తెగులు విస్తృతంగా వ్యాపిస్తోంది. దీంతో రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఒక్కో రైతు రెండు మూడుసార్లు పిచికారి చేసినా పంటలో ఎలాంటి మార్పు కనిపించకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మందుల కోసం పెస్టిసైడ్ షాపులకు పరుగులు తీస్తున్నారు. ఈ తెగులు ఒక్క రోజులోనే వరిపొలం మొత్తం వ్యాప్తి చెందుతోంది. ఆరుగాలం శ్రమించి నారు దశ నుంచి కాపాడుకున్న రైతుకు కన్నీళ్లే మిగులుస్తోంది. ఏపుగా ఎదుగుతుందని సంతోషించే దశలో అగ్గితెగులు ఏడిపిస్తోందని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

అగ్గితెగులు లక్షణాలు

వరి ఆకులపై నల్ల నల్ల మచ్చలు కనిపిస్తాయి. నిర్లక్ష్యం చేస్తే విస్తరించి ఆకులు మొత్తం మాడిపోతాయి. గుంపులు గుంపులుగా వరి గంటలు కుంగిపోతాయి.

రైతులు ముందస్తు చర్యలు చేపట్టాలి

అగ్గి తెగులు రాకుండా రైతులు ముందుస్తు చర్యలు చేపట్టాలి. తెగులును తట్టుకునే విత్తనాల ఎంపిక చేసుకోవాలి. ఎంపిక చేసుకున్న విత్తనాలను విత్తన శుద్ధి చేసుకోవాలి. సన్న రకాలకు మొదటి స్ప్రేలో కార్బండిజం, మాంకొజెబ్‌లను కలిపి పిచికారీ చేసుకుంటే తెగులు రాకుండా అడ్డుకోవచ్చు. తెగులు వచ్చిన తరువాత ట్రైసైక్లోజోల్ 75 శాతం 15 రోజులకోసారి పిచికారీ చేసుకోవాలి. అలా చేస్తే ఇంతకుముందు ఆకులపై వచ్చిన మచ్చలు పోవు కానీ కొత్త ఆకులపై మచ్చలు రావు. అగ్గి తెగులు వచ్చిన వరి పొలంలో మెడ విరుపు తెగులు కూడా వచ్చే అవకాశం ఉంది. పంట పొట్ట దశలో, ఈనిన తరువాత పాలు పోసుకునేలోపు ట్రైసైక్లోజోల్ 75 శాతాన్ని తప్పకుండా పిచికారీ చేయాల్సి ఉంటుంది. వరి పంటలో యూరియా వాడకాన్ని తగ్గించి, కాలిబాటలు తీసుకుంటే తెగుళ్లు, సుడి దోమ లాంటి వాటి నుంచి పంటను కాపాడుకోవచ్చు.

- రాకేష్, మండల ఇన్‌చార్జి వ్యవసాయాధికారి

ఎన్‌ఎంఆర్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలి

- 14 జీఓ అమలుచేయాలి
- ఆగస్టులో టోకెన్ సమ్మె
- మున్సిపల్ స్టాఫ్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏసురత్నం



మాట్లాడుతున్న ఏసురత్నం

మహబూబాబాద్: మున్సిపాలిటీల్లో, నగర పంచాయతీల్లో స్వల్ప వేతనాలతో దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఎన్‌ఎంఆర్ సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర మునిసిపల్ స్టాఫ్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ అనుబంధ) రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ మున్సిపల్ ఉద్యోగుల, కార్మిక సంఘం(జేఏసీ) రాష్ట్ర నాయకుడు కె.ఏసురత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం పట్టణ మున్సిపల్ ఉద్యోగుల సంఘం సమావేశం జరిగింది. సంఘం నాయకుడు సింగు రమేష్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హైదరాబాద్‌లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచి మిగిలిన మున్సిపాలిటీ, నగర పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచకపోవడం దారుణమన్నారు. దీర్ఘకాలికంగా పనిచేస్తున్న వారందరికీ పర్మినెంట్ చేయాలని, జీఓ 14ను అమలు చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ నెల 29, 30 తేదీల్లో టోకెన్ సమ్మె చేపడుతున్నామన్నారు. మున్సిపల్ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 29న ప్రిన్సిపల్ సెక్రటరీతో సమస్యలపై చర్చలు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

భవిష్యం

మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.



మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో విదర్భ, పశ్చిమ మధ్యప్రదేశ్, దక్షిణ ఉత్తరప్రదేశ్‌తోపాటు పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ, ఉత్తరాంధ్ర, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఒడిశాలో మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ రాజస్తాన్, దక్షిణ తమిళనాడులో చిరుజల్లులు కురుస్తాయి.

గుంటూరు వాతావరణం
వాతావరణం
గరిష్ఠం కనిష్ఠం
గరిష్ఠం కనిష్ఠం
32.4/25.2
32.6/24.5

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	32.8	26.5
కోల్‌కతా	34.4	27.2
బెంగళూరు	28.5	20.8
ముంబై	29.2	24.2
చెన్నై	34.9	26.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	35.5/26.0	విశాఖపట్నం	32.4/27.0
తిరుపతి	35.5/26.0	గుంటూరు	32.4/25.2
ఒంగోలు	34.9/25.7	కర్నూలు	32.1/24.0
నెల్లూరు	34.4/26.4	ఆదిలాబాద్	31.6/20.8
శ్రీకాకుళం	33.9/26.6	ఏలూరు	31.5/25.7
విజయనగరం	33.9/26.6	రాజమండ్రి	31.5/25.7
కాకినాడ	33.4/26.1	తాడేపల్లిగూడెం	31.5/25.7
నల్లగొండ	33.4/23.2	కరీంనగర్	31.4/25.0
కడప	33.3/23.0	మెదక్	31.2/20.6
అనంతపురం	33.2/23.6	మహబూబ్‌నగర్	30.1/22.6
విజయవాడ	32.6/25.2	నిజామాబాద్	29.9/23.4
వరంగల్	32.6/24.5	హైదరాబాద్	29.5/21.1
ఖమ్మం	32.6/20.2	రంగారెడ్డి	29.5/21.1

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 కాకినాడ ఎలక్షన్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 కాకినాడ ఎలక్షన్
ఉ.11.30 కాకినాడ ఎలక్షన్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కాకినాడ ఎలక్షన్
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.30 పండగ వేళ
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి



మూవీస్ నౌ
ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్




హెచ్‌బీవో
ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.



స్టార్ మూవీస్
ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



మా మూవీస్
ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



జీ సినిమా
ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫెరీ

సాక్షి
ఆదివారం | ఆగస్టు | 27 | 2017

విఘ్నమేల.. వినాయకా..!

జీఎస్టీ ప్రభావంతో పెరిగిన విగ్రహాల ధరలు

- పెరిగిన మండపాలు, డెకరేషన్, పూజ సామగ్రి ధరలు
- దక్షిణ పెంచిన అయ్యగార్లు, ట్రాన్స్‌పోర్టు వాహనదారులు
- ధరలను చూసి బెంబేలెత్తుతున్న గణపతి మండపాల నిర్వాహకులు

ఆది దేవుడికి సైతం ధరాఘాతం మోయక తప్పడం లేదు. వినాయక విగ్రహాల తయారీకి ఉపయోగించే ముడి సరుకులపై జీఎస్టీ పన్ను ప్రభావం పడింది. దీంతో విగ్రహాల ధరలను అమాంతం పెంచేశారు. గత ఏడాది కంటే ఈసారి పూజా సామగ్రి, డెకరేషన్, మండపాల ధరలతోపాటు వాహన చార్జీలు సైతం పెరిగాయి. ఫలితంగా వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు బెంబేలెత్తుతున్నారు.

– సాక్షి, వరంగల్ రూరల్



వినాయక విగ్రహాలకు ప్రధానంగా పీఓపీ, కొబ్బరి పీచు, వెదురుకర్రలు, ఇనుము వాడుతారు. గత ఏడాదితో పోల్చితే జీఎస్టీతో 20 నుంచి 25 శాతం వరకు విగ్రహాల ధరలు పెరిగాయి. గతంలో పీఓపీ 40 కేజీల బస్తా రూ.500 ఉంటే జీఎస్టీతో రూ.650కి పెరిగింది. దీనికి తోడు వినాయకులకు వేసే రసాయన రంగుల ధరలు సైతం పెరిగాయి. ఇది వరకు 6 ఫీట్ల గణపతి రూ.3 వేలు ఉండేది. ఇప్పుడు రూ.4 వేల వరకు ఉంది. ఇలా ధరలు పెరగడంతో మండపాల వారు ఇబ్బంది పడ్డారు. వినాయక విగ్రహాలు కొనిచ్చే దాతలు సైతం ధరలను చూసి అవాక్కయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వినాయక విగ్రహాల తయారు చేసినవి సరిపోకపోవడంతో అమ్మకందారులు హైదారాబాద్, కరీంనగర్, ఇతర ప్రాంతాల నుంచి వరంగల్‌కు తీసుకవచ్చి విక్రయించారు. ధరలు ఎక్కువగా ఉండడంతో పెద్ద వినాయక విగ్రహాలను తీసుకోవాలనుకున్న వారు సైతం చిన్న విగ్రహాలతో సరిపెట్టుకున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ చట్టంతో అన్నింటి ధరలు పెరిగాయి. వాటిని చూసి గణపతి మండళ్ల నిర్వాహకులు ఆశ్చర్య పోతున్నారు.

పెరిగిన మండపాల ధరలు..

గత సంవత్సరం 20 ఫీట్ల పొగుడు, 20 ఫీట్ల వెడల్పు మండపానికి రూ.10 వేలు ఉంటే ఈ సంవత్సరం రూ.12 వేల నుంచి రూ.15 వేలకు పెరిగింది. మండపానికి వినియోగించే కర్రలు, తడకలకు ధరలు పెరిగాయి. అన్ని ధరలు పెరిగాయాని మండపాలు వేసే కూలీలు సైతం వారి కూలి పెంచారు.

డెకరేషన్..

సినిమా సెట్టింగులను తలపించే విధంగా మండపాలను ఏర్పాటు చేయడానికి చాలా మంది ఆసక్తి కనబరుస్తున్నారు. డెకరేషన్‌కు వినియోగించే క్లాత్‌పై ఈ ఏడాది జీఎస్టీ పడడంతో వాటి ధరలు పెరిగాయి. గణపతి మండపం దగ్గర సౌండ్ సిస్టమ్, లైటింగ్ తప్పనిసరి. వీటికి కూడా వారు ధరలు పెంచారు. పెద్ద పెద్ద ఫ్లైవుడ్ సెట్టింగ్‌లకు సైతం ధరలు పెరిగాయి.

పూజ సామగ్రి..

మండపాల్లో కొలువుదీరిన వినాయకుడు నవరాత్రుల పూజలు అందుకుంటాడు. తొమ్మిది రోజుల పాటు పువ్వులు, నూనె, కొబ్బరి కాయలు పూజలో వినియోగిస్తారు. గత సంవత్సరంతో పోల్చితే ఈ సారి వీటి ధరలు 5 నుంచి 10 శాతం పెరిగాయి. గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించిన వారికి వీటి అవసరం తప్పనిసరి అవడంతో ధర ఎక్కువైనా కోనుగోల చేసి తీసుకువెళ్తున్నారు.

ట్రాన్స్‘పోటు..’

గణపతిని కోనుగోలు చేసిన తర్వాత మండపం వద్దకు తీసుకువెళ్లేందుకు, నిమజ్జనానికి తరలించేందుకు వాహనం అవసరం. నిత్యావసర ధరలతో పాటు అన్ని వస్తువుల ధరలు పెరగడంతో వాహనదారులు సైతం ట్రాన్స్‌పోర్టుకు ధరలు పెంచారు. అయితే కొన్ని ప్రాంతాల్లో కొంత మంది దేవుడి మీద భక్తితో ఉచితంగానే సేవలు అందించేందుకు ముందుకు వస్తున్నారు.





అయ్యగార్లకూ..

మండపాల్లో ప్రతిష్ఠించిన గణపతిని తొమ్మిది రోజుల పాటు అయ్యగార్లు పూజలు తప్పనిసరిగా చేయాల్సి ఉంటుంది. జీఎస్టీ వల్ల అన్ని ధరలు పెరిగాయని తాము సైతం దక్షిణ పెంచామని చెబుతున్నారు. గత సంవత్సరం కంటే ఎక్కువ ఇవ్వాలని అంటున్నారు.



కాగితపు వినాయకుడిని పూజిస్తున్న భక్తులు



పేపర్ గణపతికి జై...

కాజీపేట అర్బన్ : పర్యావరణ పరిరక్షణకు మేము సైతం అంటూ నగరంలోని 35వ డివిజన్‌కు చెందిన యువతరం యూత్ అసోసియేషన్ పేపర్ వినాయకుడిని స్వయంగా రూపొందిస్తున్నారు. ఏకో ఫ్రెండ్లీ గణేష్‌ను రూపొందించాలని కాగితపు గణపయ్యకు శ్రీకారం చుట్టారు. పది రోజుల వ్యవధిలో 200 కీలోల కాగితాలతో 14 ఫీట్ల ఎత్తు, 6 ఫీట్ల వెడల్పుతో శివలింగార్చన చేస్తున్న గణపతిని రూపకల్పన చేశారు. కేవలం వెదురు బొంగులు, పాత న్యూస్‌పేపర్లు, పనికిరాని కాగితాలను గుజ్జుగా చేసి వినాయకుడి ఆకారాన్ని రూపొందించారు. 2014, 2015, 2016 మూడు సంవత్సరాలు వరుసగా కాజీపేట పీస్ కమిటీచే ప్రథమ బహుమతి అందుకుంటున్నట్లు అసోసియేషన్ భాద్యులు సాధినేని రఘురాం, అల్లం వినోద్‌కుమార్, జీవన్, నరేష్, అక్షయ్, రజాక్ తెలిపారు.

రామన్నపేట: నగరంలోని రామన్నపేటలోని తాపీమేస్త్రీ సంఘం కార్యాలయం సమీపంలో వెదరు చాటలు, గంపలతో రూపొందించిన గణపతి ప్రతిమ అందరినీ ఆకర్షిస్తోంది. వినూత్నంగా రూపొందించిన ఈ గణపతిని ప్రజలు పెద్ద సంఖ్యలో దర్శించుకుని పూజలు చేశారు.



వెదురు చాట, గంపలతో తయారు చేసిన గణపతి

వెదురు గంపలతో విఘ్నేశ్వరుడు

46 ఏళ్లుగా గజాననుడి సేవలో...

కాజీపేట అర్బన్ : నగరంలోని 31వ డివిజన్‌లోని పద్మాక్షికాలనీలోని బాలాంజనేయస్వామి దేవాలయ ఆవరణలో 46 సంవత్సరాలుగా వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో సుమారు 200 మంది ఆలయ దాతల సహకారంతో ప్రతి ఏడాది వినాయకుడికి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నట్లు భజన మండలి అధ్యక్షుడు గందె కృష్ణ, కోశాధికారి కనుకుంట్ల రవికుమార్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సల్లా జనార్దన్, ఉపాధ్యక్షుడు ఆకుల దుర్గయ్య, కోశాధికారి మిరుకుల మనోహర్ తెలిపారు.



46 ఏళ్లుగా ఉత్సవాలు నిర్వహిస్తున్న హనుమాన్ భజన మండలి సభ్యులు

మట్టి గ

జై

'ఎకో' గణపతికి అపూర్వ స్పంద


గట్ల సురేందర్, నీరజ, ఏటూరునాగారం


ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల, చిన్నబోయినపల్లి

ఎస్.రమ్య, హంటర్




కుంటమల్ల ఈశ్వర్, పవన్‌కుమార్, హన్మకొండ


జి. బాలకృష్ణుడు, వెంకటాపురం, భద్రాచలం

పి.రాజేశ్, నర్సంపేట, వరంగల్ రూరల్




ఆడెపు ప్రసన్న, దేవగిరిపట్నం, ములుగు


కుసుమ రాజేశ్, పెద్దపెండ్యాల


సిరిమల్ల సాకేత్,
మడికొండ, వరంగల్ అర్బన్


దీపక్, కౌశిక్ అండ్ ఫ్రెండ్స్,


కె.వంశీకృష్ణ,
వడ్డేపల్లి, హన్మకొండ


మౌనిక, సరస్వతినగర్,
గోపాలపురం, హన్మకొండ


మౌనిక,
పాపయ్యపేట్ చమన్, వరంగల్


నిఖిల్,
కాజీపేట, వరంగల్


యు.అశోక్, తొర్రూరు,
మహబూబాబాద్


తాళ్ల రాకేశ్, అనంతారం,
మహబూబాబాద్

రోడ్, హన్మకొండ



...ణపతికే..

గణపతి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ ఏడాది ఉమ్మడి జిల్లాలోని ప్రజలు చాలా మట్టి గణపతికే జై కొట్టారు. ముఖ్యంగా తమ తమ ఇళ్లల్లో ఈసారి మట్టి బొమ్మలనే ప్రతిష్ఠించారు. ఎకో ఫ్రెండ్లీ గణేష్‌కు పూజలు చేసి పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించారు.



పోచమ్మమైదాన్, వరంగల్



సూరం రాజు, దేవన్నపేట, హసన్‌పర్తి మండలం

కొండ శ్రీనివాస్, వీవర్స్ కాలనీ, జనగామ





కె.సాయికుమార్, తిరుమలగిరి, రేగొండ



ఎ. సౌత్విక్, కమలాపురం, ములుగు



వడ్డేపల్లి భాస్కర్‌రావు, పరిమళ కాలనీ, హన్మకొండ



జ.అగస్త్య, విద్యానగర్ కాలనీ, హన్మకొండ



విష్ణుచందర్, గీసుకొండ, వరంగల్ రూరల్



తోట రజిత సతీశ్‌కుమార్ , రంగశాయిపేట, వరంగల్



జనగామ : మట్టి గణపతితో చిన్నారులు



పవన్‌కుమార్, కట్కూర్, బచ్చన్నపేట



కొత్తపల్లి విశాల్, బచ్చన్నపేట, జనగామ



ఎం.ప్రకాశ్, కొత్తపేట, మహబూబాబాద్



పి.చంద్రశేఖర్, నాంచారి మడూరు, తొర్రూరు, మహబూబాబాద్




పున్నం తరుణ్, నర్సింహులగూడెం, నెల్లికుదురు, మహబూబాబాద్

మాచీ పత్రం



వాడుక భాషలో చేమంతి, శాస్త్రీయంగా ఆర్టిమీసీయా వల్గారిస్ అంటారు. ఉదర కోశ వ్యాధులకు, తలనొప్పి నివారణకు ఉపయోగిస్తారు.

అపామార్గ పత్రం



వాడుకలో ఉత్తరేణి అని, శాస్త్రీయంగా అఖిరాంథస్ ఆస్పెరా అంటారు. ఈ మొక్క వేళ్లతో దంత ధావనం చేస్తే పండ్లు మెరవడమే కాక దంత సమస్యలు ఉండవు.

దూర్వార పత్రం



వాడుకభాషలో గరిక పత్రం, శాస్త్రీయంగా సైనోడాన్ డా క్టిలిన్ అని పిలుస్తారు. పశువులకు ఆహా రం, క్రిమి సంహారిణిగా ఉపయోగిస్తారు.

కరవీర పత్రం



వాడుకభాషలో గన్నేరు, శాస్త్రీయంగా నీరియం ఇండికమ్ అంటారు. కుష్టు వ్యాధి నివారణలో శ్రేష్ఠమైనది. కాయలు విషపూరితమైనవిగా భావిస్తారు.

అర్క పత్రం



వాడుకభాషలో జిల్లేడు, శాస్త్రీయంగా కెలోట్రా పిస్ ప్రొసెరా అంటా రు. ఈ పత్రాలను తలపై ఉంచుకుని స్నా నం చేస్తే జలుబు, పడిశం తగ్గిపోతాయి.

మరువక పత్రం



శాస్త్రీయంగా ఓరిగానం మేజరానా అంటారు. దీన్ని పూలతో మాలలు అల్లేందుకు వాడుతారు. దీన్ని నుంచి తీసే నూనె కీళ్ల నొప్పుల నివారణకు ఉపయోగిస్తారు.

శమీ పత్రం



జమ్మి చెట్టును శాస్త్రీయంగా ప్రోసోపిస్ సినరేరియా అంటారు. ఔషధ లక్షణాల కారణంగా అజ్ఞాత వాసంలో పాండవుల ఆయుధాలు తుప్పు పట్టకుండా ఉన్నాయంటారు.




ఔషధ గణపతి నమోస్తుతే..

గణేశుడి పూజలో విశేషమైంది పత్రిపూజ. సహజంగా దొరికే ఏక వింశతి(21) రకాల పత్రాలతో అర్చించడం ఆనవాయితీ. ఇవన్నీ మన ఆరోగ్యాన్ని పరిరక్షించే అపురూప పత్రాలు. ప్రకృతిలో ఇవి ఎంతో ముఖ్యమైనవి.

– హన్మకొండ కల్చరల్, కొత్తగూడ

సింధూర పత్రం



వాడుకలో వావిలాకు అని, క్లనేవిటెక్స్ నెగొండ అంటారు. ఈ పత్రాలను తల కింద పెట్టుకుని నిద్రిస్తే.. తలనొప్పి, సైనసైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది.

దామిడీ పత్రం




దానిమ్మను ప్యూనిక గ్రనేటమ్ అంటారు. రక్త స్రావాన్ని నియంత్రిస్తుంది. జీర్ణకోశ వ్యాధులు, నోటిపూతకు మందుగా పని చేస్తుంది.

తులసీ పత్రం



శాస్త్రీయ పరిభాషలో అసిమం సాంక్టమ్ అంటారు. సర్వరోగ నివారిణి, రక్త స్రావాన్ని నియంత్రిస్తుంది. అతిసార, కడుపులు నులి పురుగుల నివారణలో ప్రభావం చూపుతుంది.

బ్రుహతీ పత్రం



వాడుకభాషలో నేలమునగాకు, శాస్త్రీయంగా సొలానం ఇండికమ్ అంటారు. క్షయ, ఉబ్బసం, దగ్గు, మల బద్దకం నివారణలో వాడుతారు.

బిల్వ పత్రం



వాడుక భాషలో మారేడు పత్రం, శాస్త్రీయంగా ఏజిల్ మార్మలిస్ అంటారు. శివుడికి అత్యంత ప్రీతినిచ్చే ఈ పత్రాన్ని అతిసార నివారణలో ఉపయోగిస్తారు.

ఉమ్మెత్తపత్రం



శాస్త్రీయ పదం దతూరమెటల్. ప్రధానంగా ఉబ్బసం వ్యాధి నివారణలో ఉపయోగిస్తారు.

విష్ణుక్రాంత



శాస్త్రీయం కన్వాల్యులస్ ప్లూరికల్స్ అంటారు. ఈ పత్రాల కషాయంతో విద్యార్థుల్లో ధారణ, జ్ఞాపకశక్తి ఇనుమడిస్తాయి.

చూత పత్రం



వాడుక పేరు మామిడాకు. మాంజిఫెరా ఇండికా. అన్ని శుభకార్యాలకు ఉపయోగిస్తారు. గుండెల్లో మంట, అతిసార వ్యాధిని అరికడుతుంది.

దేవదారు పత్రం



సాలవృక్షంగా పిలుచుకునే దీన్ని శాస్త్రీయంగా సిడ్రస్ డియోడర అంటారు. పత్రాలతో కాచిన నూనె కళ్లకు చలువ చేసే లక్షణం ఉంటుంది.

బదరీ పత్రం



వాడుక భాషలో రేగుపత్రం, శాస్త్రీయంగా జిజిఫస్ జుజుబ అంటారు. గాయాలు, పుండ్లు మాన్పించే లక్షణం ఉంటుంది.

అశ్వత్థ పత్రం



రావి చెట్టును శాస్త్రీయంగా ఫైకస్ రెలిజియోస అంటారు. గర్భస్థ దోషాల నివారణకు, అస్తమా వంటి శ్వాసకోశ సంబంధ రోగాల నివారణలో ఉపయోగిస్తారు.

అర్జున పత్రం



వాడుకబాషలో మద్ది, శాస్త్రీయంగా టెర్మినేలియా అర్జున అంటారు. కఫం, పిత్తం, వాతం వంటి త్రిదోషాల నివారణలో ఉపయోగిస్తారు.



జాజి పత్రం

శాస్త్రీయభాషలో జాస్మినం గ్రాండినోరమ్. సుగంధ తైలాలకు మంచి గిరాకీ ఉంది.

గండకీ పత్రం

దేవకాంచనం.. లత డుర్వా అంటారు. చర్మ వ్యాధులకు, కడుపులో పురుగుల నివారణకు మంచి ఔషధంగా పనిచేస్తుంది.

సై అంటే సై

- రసాభాసగా కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ
- కాంగ్రెస్, టీఆర్ఎస్ నేతల ఘర్షణ
- వ్యక్తిగత విమర్శలకు దిగిన నాయకులు
- ఇరువర్గాలను బుజ్జగించిన పోలీసులు
- పరిస్థితిని సమీక్షించిన భూపాలపల్లి ఎస్పీ భాస్కరన్

భూపాలపల్లి/కాళేశ్వరం: కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ రసాభాసగా సాగింది. జిల్లా కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి అధ్యక్షతన శనివారం పర్యావరణ, కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఈ కార్యక్రమం ఉదయం 11 గంటలకు ప్రారంభం కాగా మధ్యాహ్నం మూడు గంటలకు ముగిసే వరకు ఉత్కంఠ నెలకొంది. సమావేశంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకుల మధ్య తీవ్ర వాగ్వివాదం నెలకొంది. ప్రతీసారి పోలీసులు జోక్యం చేసుకొని బుజ్జగించడం, ఇరువర్గాల చుట్టూ పోలీసు అధికారులు, సిబ్బంది వలయంలా ఉండడంతో గొడవలు సద్దుమణిగాయి.

విమర్శలు.. ఘర్షణలు..

ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభం కాగానే సీఈ నల్లా వెంకటేశ్వర్లు ప్రాజెక్టు ప్రయోజనాలు, స్థితిగతులను వివరించారు. అనంతరం మంథని ఎమ్మెల్యే పుట్ట మధు తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, జీవనోపాధి లభిస్తుందని, రైతులు రెండు పంటలు పండించుకోవచ్చన్నారు. కులవృత్తులకు చేయూత లభిస్తుందని తెలిపారు. తన అభిప్రాయం తెలిపిన అనంతరం సమావేశ మందిరం నుంచి హడావుడిగా వెళ్లిపోయారు. తరువాత పలువురు రైతులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు తమ అభిప్రాయాలను చెప్పారు. అనంతరం మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తన అభిప్రాయాలను తెలుపుతుండగా టీఆర్ఎస్ నాయకులు పదేపదే నినాదాలు చేస్తూ అడ్డు తగిలారు. దీంతో కాంగ్రెస్ నాయకులు ప్రతి నినాదాలు చేస్తూ ముందుకు వచ్చేందుకు



ఆందోళనకారులను అడ్డుకుంటున్న ప్రత్యేక పోలీసు బలగాలు

ప్రయత్నించారు. ఇరువర్గాలను పోలీసులు బుజ్జగించడంతో గొడవ సద్దుమణిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మహముత్తారం జెడ్పీటీసీ సభ్యుడు మందల రాజిరెడ్డి మాజీమంత్రి శ్రీధర్‌బాబుపై వ్యక్తిగత విమర్శలకు దిగారు. గత ప్రభుత్వాల తీరును విమర్శిస్తూ తెలంగాణ ఉద్యమం నాటి సంఘటనలను సైతం ప్రస్తావించారు. ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో టీఆర్ఎస్ వర్గీయులు ఇలా మాట్లాడటమేంటని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహానికి లోనవుతూ అధికారులను నిలదేసేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని శతవిధాలా ప్రయత్నించి నచ్చజెప్పి కూర్చోబెట్టారు. శ్రీధర్‌బాబు మాట్లాడుతున్న సమయంలో రెండుసార్లు మైక్ కనెక్షన్‌ను తొలగించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అభిప్రాయం తెలపడానికి నిర్దేషిత సమయం కేటాయించడం సరికాదని కలెక్టర్ మురళితో అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం



రైతులను తనిఖీచేసి లోపలికి పంపిస్తున్న పోలీసులు

మహదేవ్‌పూర్ మండలాధ్యక్షురాలు గీతాబాయి మాట్లాడుతున్న సమయంలో మహిళా పోలీసు సిబ్బంది అడ్డుకోవడంపై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహించారు.

అధికారుల తీరుపై విమర్శలు..

ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించిన జిల్లా అధికారులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. కొందరు టీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు వ్యక్తిగత విమర్శలకు దిగడం, గత ప్రభుత్వాల తీరును ఎండగట్టడం, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నప్పుడు అడ్డుకున్నారు. కొందరు నాయకులు ఏకంగా పరుష పదజాలం వాడారు. అయినప్పటికీ అధికారులు మౌనం పాటించడంపై విమర్శలు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజాభిప్రాయ సేకరణను ఒక చిన్న ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఆలస్యంగా వచ్చిన భూనిర్వాసితులు, రైతులకు కూర్చీ కాదు కదా నిలబడేందుకు స్థలం కూడా లేదు. దీంతో కొందరు భారీవర్షంలో తడుస్తూ బయట నిలబడగా, మరికొందరు ప్రారంభంలోనే వెనుదిరిగారు. తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తామని చీటీలు అందించిన వారిని సీరియల్ ప్రాతిపదికన పిలవకుండా ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులకు ప్రాధాన్యం ఇవ్వడంపై విమర్శలు వచ్చాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అమయ్‌కుమార్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వరంగల్ రీజినల్ కార్యాలయ ఇంజనీర్ సురేష్‌బాబు, కాళేశ్వరం, అన్నారం బ్యారేజీ ఈఈలు ఓంకార్‌సింగ్, మల్లికార్జున్ ప్రసాద్, డీఈఈలు సూర్యప్రకావ్, ప్రకాష్, ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రెనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ హైదరాబాద్ కోఆర్డినేటర్ రామకృష్ణ, ప్రాజెక్టు ఫ్యాకల్టీ రాహుల్, ఆర్డీఓ వీరబ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సక్సెస్..!

ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించడంలో పోలీసులు సఫలీకృతం అయ్యారు. పరిస్థితిని జిల్లా ఎస్పీ ఆర్ భాస్కరన్ స్వయంగా పర్యవేక్షించారు. ముగ్గురు డీఎస్పీలు, సుమారు ఎనిమిది మంది సీఐలు, 20 మంది ఎస్సైలు, 250 మంది సిబ్బంది విధులు నిర్వర్తించారు. వివిధ పార్టీల నాయకులను బుజ్జగిస్తూ గొడవలు జరగకుండా చూసుకున్నారు. డ్రోన్ కెమెరా సహాయంతో పరిస్థితిని పరిశీలించారు.



పర్యవేక్షిస్తున్న ఎస్పీ భాస్కరన్

రేపు న్యాక్ బృందం రాక

- కేయూలో మూడురోజుల పాటు పర్యటన

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ నేషనల్ అసెస్‌మెంట్ అక్రిడిటేషన్ కమిటీ (న్యాక్)కమిటీ బృందం ఈనెల 28న రానుంది. ఈనెల 30వరకు క్యాంపస్‌లోని వివిధ విభాగాలను సందర్శించి బోధన, పరిశోధన, విద్యార్థులకు కల్పిస్తున్న మౌళిక వసతులను పరిశీలించనుంది. పూర్వ విద్యార్థులతోనూ, విద్యార్థులతోనూ, రిటైర్డ్ ప్రొఫెసర్లతో, టీచింగ్, నాన్‌టీచింగ్‌తోనూ వేర్వేరుగా సమావేశం కానుంది. న్యాక్ పీర్‌టీం రానుండటంతో యూనివర్సిటీఅధికారులు సర్వం సిద్ధం చేశారు. న్యాక్ కోసం కేయూ ముస్తాబైంది. రీ అక్రిడిటేషన్‌లో మంచి గ్రేడ్‌ను సాధించాలనే లక్ష్యంతో వీసీ ప్రొఫెసర్ ఆర్ సాయన్న, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.పురుషోత్తం, ఐక్యూఏసీ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.కృష్ణమాచార్య కొన్ని రోజులుగా సమావేశాలు ఏర్పాటుచేసి టీచింగ్, నాన్‌టీచింగ్ ఉద్యోగులను సన్నద్ధం చేశారు.

బృందంలో ఏడుగురు సభ్యులు..

న్యాక్ పీర్‌కమిటీ బృందం చైర్ పర్సన్‌గా మధ్యప్రదేశ్‌లోని మహాత్మా గాంధీ చిత్రకూట్ గ్రామోదయ విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ ఎన్‌సీ గౌతమ్, సభ్యులుగా మధ్యప్రదేశ్‌లోని దేవిఅహిల్య విశ్వవిద్యాలయ ఇండోర్, హెడ్ స్కైల్ ఆఫ్ సోషల్‌సైన్స్ డాక్టర్ కాన్హాయా అహుజా, రాజాస్థాన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ హెడ్‌ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యూకేషన్, డిపార్టుమెంట్ ఆఫ్ సైకాలజీ, డైరెక్టర్ పీజీస్కూల్ హ్యూమనిటీస్ డాక్టర్ ఏవి సింగ్ మాద్నావత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా అవద్ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం డీన్ ప్రొఫెసర్ హెచ్ పి పాండే, చండీఘర్ యూనివర్సిటీలోని పంజాబ్ యూనివర్సిటీలోని బయోటెక్నాలజీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ సంజీమ్‌పూరి, న్యూఢిల్లీలోని ఆల్‌ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఫార్మకాలజీ విభాగం విభాగాధిపతి ప్రొఫెసర్ వై కె గుప్తా ఉన్నారు. ఈ టీం మెంబర్ల కోఆర్డినేటర్‌గా పశ్చిమ బెంగాల్ దుర్గాపూర్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్‌అండ్ ఇంజనీరింగ్ విభాగం మాజీ డీన్ మాజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ గౌతమ్ సన్యాల్ వ్యవహారిస్తున్నారు. ఈ బృందం ఈనెల 27 సాయంత్రం హన్మకొండకు చేరుకుంటారు. ఈనెల 28 ఉదయం తొలుత యూనివర్సిటీలో వీసీ ప్రొఫెసర్ వీసీ ఆర్ సాయన్న యూనివర్సిటీ గురించి ప్రొఫైల్ ఓరల్‌గా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా న్యాక్ బృందానికి వివరిస్తారు. ఆ తరువాత ఆ టీం రెండు లేదా మూడు గ్రూప్‌లుగా విడిపోయి కేయూలోని అన్ని విభాగాలను పరిశీలించనుంది.

మనిషి గౌరవాన్ని పెంపొందించే దిశగా..

రాజ్యాంగం అమలు జరగాలి

టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్

కేయూ క్యాంపస్: సమాజంలో ప్రతిఒక్కరికీ సమాన విలువలు దొరికే విధంగా సాధించుకునే లక్ష్యాలతో భారత రాజ్యాంగాన్ని రూపొం దించారని, మనిషికి గౌరవాన్ని పెంపొందించే దిశగానే రాజ్యాంగం అమలు జరగాల్సింటుందని టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ అన్నారు. శనివారం స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఐఎస్ఓ)ఆధ్వర్యంలో హ్యూమన్ డిగ్నిటీ అనే అంశంపై కేయూలో రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించుకునేందుకు మొదట సంబంధిత యూనివర్సిటీ అధికారులు అనుమతినిచ్చారు. ప్రొఫెసర్ కోదండరామ్ రావడంతో ఆ అనుమతిని రద్దు చేశారు. అప్పటికే ఇస్లామిక్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ బాధ్యులు కాన్ఫరెన్స్‌కు వచ్చారు. కోడండరామ్ వచ్చిన విషయం తెలుసుకొని ఆయన వెనుదిరుగుతుండగా పలువురు మీరు మాట్లాడాలన్నారు. దీంతో కేయూ ఆవరణలో ఉన్న చెట్టు కింద కోదండరామ్ మాట్లాడారు. భారత రాజ్యాంగం ఏ ఆలోచనలతో, ఏ లక్ష్యాల కోసం ఏర్పడిందనేది చర్చ జరిగినప్పుడు లక్ష్యాల ప్రకటన తీర్మాణాన్ని అప్పటి పీఎం జవహార్‌లాల్ నెహ్రూ ప్రవేశపెట్టారన్నారు. అందరు సమాన విలువలు పొందేలా అమలు పర్చుకునేలా సాధించుకోవటం మనందరి కర్తవ్యంగా భావించాలన్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా మనుషులపై సమాజ గౌరవం పెంపొందించేలా కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ రోజు కాకపోయినా మరోరోజైనా హ్యూమన్ డిగ్నిటీపై సెమినార్‌ను విద్యార్థులు పెద్దఎత్తున ఏర్పాటుచేస్తారని ఆకాంక్షిస్తున్నానన్నారు. బీసీ జేఏసీ చైర్మన్ డాక్టర్ తిరుణహరిశేషు మాట్లాడుతూ హ్యూమన్ డిగ్నిటీపై సదస్సు అనుమతి రద్దు చేయటం యూనివర్సిటీ అధికారులు వ్యవహరించిన తీరు సరికాదన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నేత నర్సింహారావు, ఎస్ఐఓ రాష్ట్ర అధ్యక్షుడు లయాఖ్ ఆహ్మద్‌ఖాన్, న్యాయవాది అంబటి శ్రీనివాస్, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, ఇస్లామిక్ ఆర్గనైజేషన్ స్టూడెంట్స్ యూనియన్ బాధ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కోదండరామ్

విద్యుదాఘాతంతో రైతు మృతి

వెంకటాపురం(ఎం): మండలంలోని రామాంజాపూర్ పరిధిలో గల చెంచుకాలనీకి చెందిన గాదె వీరేందర్ (34) అనే రైతు విద్యుత్ షాక్‌తో శనివారం మృతి చెందాడు. మృతుడి కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చెంచుకాలనీకి చెందిన వీరేందర్ శనివారం తన వ్యవసాయ పొలానికి నీరు పెట్టడానికి మోటార్ వేసే క్రమంలో విద్యుదాఘతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు. మృతుడికి భార్య రోజా, కూతురు వైష్ణవి, కుమారుడు వికాస్ ఉన్నారు.



మృతుడు వీరేందర్ (ఫైల్)

పీజీ కోర్సులో అడ్మిషన్ల ప్రక్రియ

కేయూ క్యాంపస్: కేయూ, శాతవాహన యూనివర్సిటీల పరిధిలో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు స్పెషల్ కేటగిరీల విద్యార్థులకు శనివారం క్యాంపస్‌లోని అడ్మిషన్ల డైరెక్టరేట్‌లో అడ్మిషన్ల ప్రక్రిను నిర్వహించారు. 150 మందికిపైగా స్పెషల్ కేటగిరీల పీహెచ్‌సీ, స్పోర్ట్స్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ కేటగిరీలో విద్యార్థులు హాజరుకాగా అందులో అర్హులైన 64మందికి అడ్మిషన్లు కల్పించారు. ఈ ప్రక్రియలో కేయూ అడ్మిషన్ల డైరెక్టర్ ప్రొపెసర్ వి.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి కేయూ పీజీ తరగతులు ప్రారంభం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీల పరిధిలో పీజీ కోర్సుల ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు సీట్లు కేటాయింపు జరిగిన విషయం విధితమే. ఫీజు చెల్లించి అడ్మిషన్లు పొందే గడువు శనివారం సాయంత్రం ముగిసింది. కాకతీయ యూనివర్సిటీల్లో 32 పీజీ కోర్సుల్లో ప్రవేశాలు పొందిన ఆయా విద్యార్థులకు ఈనెల 28నుంచి తరగతులు ప్రారంభమవుతాయని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.పురుషోత్తమ్ తెలిపారు. తాము ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లు పొందిన విభాగాల కళాశాలల్లో తరగతులకు హాజరుకావాలని విద్యార్థులను కోరారు. కాగా, కేయూ పీజీకోర్సుల్లో మిగిలిపోయిన సీట్లకు కేయూ అడ్మిషన్ల డైరెక్టర్ ప్రొఫెసర్ రవీందర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వె.వెంకయ్య రెండోదశ వెబ్ ఆప్షన్లకు త్వరలో తేదీలను త్వరలో వెల్లడించనున్నారు.

వెండితెర



జనగామ
కృష్ణ కళామందిర్ : జయ జానకి నాయక
దేవీ : లై
స్వర్ణకళామందిర్ : అర్జున్‌రెడ్డి

స్వచ్ఛ గ్రామం కోసం భాగస్వాములు కావాలి

తరిగొప్పుల: స్వచ్ఛ గ్రామం కోసం ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని వైస్ ఎంపీపీ నూకల కృష్ణమూర్తి అన్నారు. శనివారం మండలంలోని అంకుషాపూర్‌లో స్వచ్ఛభారత్ మిషన్ కింద నిర్మించిన మురుగుదొడ్ల బిల్లుల చెక్కులను సర్పంచ్ ఎర్రోజు భిక్షపతితో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుచ్చిరాజు, కార్యదర్శి రవీందర్ గౌడ్, కారోబార్ కృష్ణమూర్తి, రాంరెడ్డి, భగవంత్ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు

తరిగొప్పుల: గుడుంబా తయారు చేసినా, అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్సై గంగాబాయి అన్నారు. శనివారం మండలంలోని అబ్దుల్‌నాగారంలో గుడుంబా తయారు చేస్తున్నట్లు సమాచారం రావడంతో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి ఆధారాలు దొరకలేదన్నారు. ముందస్తు చర్యలో భాగంగా అబ్దుల్‌నాగారం గ్రామానికి చెందిన భూక్య బాలమ్మను తహసీల్దార్ మహ్మద్ సలీం ఎదుట బైండోవర్ చేసి అనంతరం రూ.లక్ష పూచీకత్తుపై విడుదల చేసినట్లు తెలిపారు. అనంతరం ఎస్సై గంగాబాయి మాట్లాడుతూ గుడుంబా తయారు చేయడం మానేస్తే పునరావాసం కల్పిస్తామని చెప్పారు. దాడుల్లో ఎస్సై అనిల్ కుమార్, హెడ్ కానిస్టేబుల్స్ రవిప్రసాద్, లింగేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పలువురి పరామర్శ

బచ్చన్నపేట: మండలంలోని అలీంపూర్‌లో దున్నపోతు దాడిలో మృతి చెందిన పాకాల సాయిలు కుటుంబ సభ్యులను సామాజిక సేవా కార్యకర్త, టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు ముక్కెర తిరుపతిరెడ్డి, సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డితో కలిసి శుక్రవారం పరామర్శించారు. అనంతరం తిరుపతిరెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే గ్రామస్తులందరూ కలిసి రూ.3500లను కుమారుడి చదువుల నిమిత్తం అందజేశారు. వారి వెంట ఎంపీటీసీ దాసారం అరుణశ్రీనివాస్, నాయకులు దేవి ఎల్లారెడ్డి, బాల్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, భైరయ్య, రవీందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, నర్సింహులు, ఉన్నారు.

ప్రతి ఇంటా మొక్కలు నాటాలి

బచ్చన్నపేట: ప్రతి మహిళా ప్రతి ఇంటా మామిడి మొక్కలను నాటి సంరక్షించాలని ఇటుకాలపల్లి సర్పంచ్ భైరగోని బాలమణికనుకయ్యగౌడ్ అన్నారు. శనివారం జీపీ కార్యాలయం ఆవరణలో ఆమె మహిళలకు మామిడి మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఊరు పచ్చదనంతో కళకళ లాడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నేరెళ్ల సునీత, మహిళలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో 'చవితి' వేడుకలు



జనగామ: విగ్రహాల పంపిణీ చేస్తున్న డీసీపీ వెంకన్న



జనగామ: పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ..



జనగామ: మహంకాళి ఆలయం వద్ద కొలువుదీరిన గణేష్



జనగామ: గణేష్ స్ట్రీట్‌లో బొర్రెంకయ్య గుడి వద్ద..

జనగామ: సర్వవిఘ్నాలు తొలగించే బొజ్జగణపయ్య వేడుకలను జిల్లా ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. జిల్లా కేంద్రంతో పాటు మండలాలు, గ్రామాల్లో వాడవాడలా గణపయ్య కొలువు దీరాడు.

మట్టిగణపతుల పంపిణీ..

జిల్లా కేంద్రంలోని ధర్మశాలలో వైశ్యసంఘం, వాసవీక్లబ్, అవోపా, లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో 1000 మట్టి వినాయక విగ్రహాలను డీసీపీ తేజావత్ వెంకన్న, ఏసీపీ పద్మనాభరెడ్డి చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. సంఘ ప్రతినిధులు ప్రమోద్‌కుమార్, భిక్షపతి, సురేష్, గోపయ్య, అశోక్, రాధిక ఉన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో నెహ్రూపార్కు వద్ద 108 మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడె కర్రె శ్రీనివాస్, జోన్ చైర్మన్ భిక్షపతి, సుగుణాకర్, వెంకటేశ్వర్లు, నర్సింహులు, లక్ష్మణ్ ఉన్నారు.

ఉత్సవాలను ప్రారంభించిన సీఐ

హైదరాబాద్ రోడ్డులోని శ్రీ విల్లాస కాలనీలో గణేష్ ఉత్సవాలను సీఐ శ్రీనివాస్ ప్రారంభించారు. మాజీ మునిసిపల్ చైర్మన్ వి.సత్యనారాయణరెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో

పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఎక్కదేవి మోహనకృష్ణ భార్గవ ఆధ్వర్యంలో 11 వార్డు సంజయ్‌నగర్‌లో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కౌన్సిలర్ శ్రీనివాస్, జిల్లా పోపా అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు చిదంబరం, నాగయ్య, వెంకటేషం, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదిర్శి తిరుపతి నాయక్ పాల్గొన్నారు.

టీజీవీపీ ఆధ్వర్యంలో.....

పర్యావరణ పరిరక్షణను కోరుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో 9వ వార్డు ముస్లిం మైనార్టీ కాలనీలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. టీజీవీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గన్నుకార్తీక్, ఇన్‌చార్జి రాకేష్, కౌశిక్, వినయ్, పవన్, శేఖర్ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో...

బచ్చన్నపేట: మండల కేంద్రంలో వినాయక చవితి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలో దాదాపు 90 వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. పోచన్నపేట, అలీంపూర్ గ్రామాల్లో పది అడుగుల ఎత్తు ఉన్న మట్టి వినాయకులను ప్రతిష్ఠాపన చేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, యూత్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట: మండలంలోని తొమ్మిది గ్రామాలు, ఐదు ఆవాస ప్రాంతాలు 25కు పైగా తండాల్లో శుక్రవారం గణనాథులను ప్రతిష్ఠించారు. మండల

కేంద్రంలోని ఎల్లమ్మ బజార్, పోచమ్మబజార్, బస్టాండ్ చౌరస్తా, వేంకటేశ్వర, హనుమాన్ ఆలయం, యాదవ, పద్మశాలి, హమాలి సంఘం, ప్రైవేట్ వాహన డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో 18 విగ్రహాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కమాలాకర్‌రెడ్డి, ఉపేందర్, కమలాకర్, శ్రీనివాస్‌గౌడ్, లింగం, సతీష్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, రవిగౌడ్, రమేష్, లక్ష్మీనారాయణ శర్మ, సీతారామ శర్మ, నాగభూషణ శర్మ, విజయ్‌కుమార్‌శర్మ, సతీష్‌శర్మ పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల: మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఏకదంతుడి ప్రతిమలను ప్రతిష్టించారు. పర్యావరణ కాలుష్యం కాకుండా ఉండాలని చాలా గ్రామాల్లో మట్టి వినాయకులను ప్రతిష్టించారు. మండలంలో సుమారు 45 గణనాథులు కొలువు దీరారు.



బచ్చన్నపేట: పోచన్నపేటలో..



నర్మెట: ఎల్లమ్మబజార్‌లో కొలువుదీరిన గణనాథుడు



తరిగొప్పుల: గణేష్‌యూత్ ఆధ్వర్యంలో..

బీజేపీలో పలువురి చేరిక

జనగామ అర్బన్: రఘునాథపల్లికి చెందిన 30 మంది జిల్లా బీజేపీ అధ్యక్షుడు కేవీఎల్‌ఎన్.రెడ్డి ఆధ్వర్యంలో శనివారం చేరారు. పార్టీలో చేరిన వారిలో దుబ్బాక పరుశరాములు, మార్కాల చంద్రారెడ్డి, మార్కాల మోహన్‌రెడ్డి, సింగపురం భిక్షపతి, గజ్జెల మోహన్‌రెడ్డి, ఎర్రోల్ల యాదగిరి, మరాఠి శ్రీశైలం తదితరులు ఉన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శులు కొంతం శ్రీనివాస్, మోత్కుపల్లి ఆగయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కావటి ముత్యాలు, వెంకట్‌రెడ్డి, సుధాకర్, వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటేశం పాల్గొన్నారు.

ఒకే ఈతలో రెండు లేగదూడల జననం

జనగామ: మండలంలోని ఎర్రగొల్లపహాడ్‌కు చెందిన రైతు కొత్తపల్లి వెంకటయ్యకు చెందిన ఆవు శుక్రవారం రెండు మగ లేగదూడలకు జన్మనిచ్చింది. రెండు ఆరోగ్యంగా ఉండడంతో రైతు ఆనందం వ్యక్తం చేశాడు. సర్పంచ్ భైరగోని చంద్రంగౌడ్‌తో పాటు గ్రామస్తులు వాటిని చూసేందుకు వచ్చారు.

ఆటోడ్రైవర్ల నూతన కమిటీ ఎన్నిక

జనగామ అర్బన్: మండల ఆటోడ్రైవర్ నూతన కమిటీని అడ్‌హాక్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ప్రెస్టన్ పాఠశాల ఆవరణలో అన్ని గ్రామాల ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. నూతన అధ్యక్షుడిగా బాల్నె కిష్టయ్య, ఉపాధ్యక్షులుగా దిలీప్, సానబోయిన సంజీవ, పరుశరాములు, ప్రధాన కార్యదర్శిగా కుర్రెంల శ్రీనివాస్, కార్యదర్శులుగా గడ్డం రామ్మూర్తి, మల్లేష్, రాజు, కోశాధికారిగా నామాల భాస్కర్, ఆర్గనైజర్‌గా మహ్మద్ బషీర్‌తో పాటు ఐదుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. జిల్లా అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ కుమార్, బుచ్చయ్య, గట్టయ్య, మోహన్, ప్రసాద్, కుమారస్వామి, రవి పాల్గొన్నారు.

చిన్నారులందరికీ టీకాలు వేయించాలి

బచ్చన్నపేట: ఎమ్మార్ టీకాలు ప్రతి ఒక్క చిన్నారికి వేయించాలని మండలంలోని అలీంపూర్, కేసిరెడ్డిపల్లి, బండనాగారం గ్రామాల సర్పంచ్‌లు బాల్‌రెడ్డి, బాల్‌నర్సయ్య, శ్రీలత అన్నారు. శనివారం ఆయా గ్రామాల్లోని పాఠశాలలో చిన్నారులకు మీజిల్స్, రుబెల్లా టీకాల కార్యక్రమాన్ని సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక్క ఇంజక్షన్‌తో రెండు వ్యాధులు నయం అవుతాయన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



నాగేందర్

అంశం : విద్యుత్ వివరాలు

ఏఈ, ట్రాన్స్‌కో



బచ్చన్నపేట:

ప్రశ్న: మండలంలో ఎన్ని సబ్‌స్టేషన్లు ఉన్నాయి?

జవాబు: బచ్చన్నపేటలో, రామచంద్రాపూర్, పడమటికేశ్వాపూర్, లక్ష్మాపూర్, అలీంపూర్‌లో మొత్తం ఐదు సబ్‌స్టేషన్లు ఉన్నాయి.

ప్రశ్న: సబ్‌స్టేషన్ల పరిధిలో ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి?

జవాబు: ఐదు సబ్ స్టేషన్ల పరిధిలో 1197 ట్రాన్స్‌ఫార్మర్లు, 19944 విద్యుత్ వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి.

ప్రశ్న: అన్ని సబ్ స్టేషన్లకు ఏఈలు, సిబ్బంది ఉన్నారా?

జవాబు: బచ్చన్నపేట, పడమటికేశ్వాపూర్ గ్రామాల సబ్ స్టేషన్లకు మాత్రమే ఏఈలు ఉన్నారు. మిగతావి ఇద్దరి ఏఈల పరిధిలో ఉంటాయి. అన్ని సబ్‌స్టేషన్ల పరిధిలో సిబ్బంది ఉన్నారు.

ప్రశ్న: విద్యుత్ బిల్లుల బకాయిలు ఉన్నాయా?

జవాబు: మండలంలోని 21 గ్రామపంచాయతీల్లో లక్షల్లో విద్యుత్ బిల్లుల బకాయిలు ఉన్నాయి. వాటిని వసూలు చేయడానికి మా ట్రాన్స్‌కో సిబ్బంది నెలకు రెండు పర్యాయాలు బిల్లులు వసూలు చేస్తున్నారు. బిల్లు చెల్లించకుంటే విద్యుత్ సరఫరాను నిలిపివేస్తారు.

ప్రశ్న: నూతన వ్యవసాయ కనెక్షన్లకు ఎంత చెల్లించాలి?

జవాబు: గతంలో వ్యవసాయ కనెక్షన్ల కోసం డీడీలు తీసినవారికి సర్వీసు నంబర్లను అలాట్ చేస్తున్నాం. నూతన కనెక్షన్ 5 హెచ్‌పీ కోసం రూ.6125లు బ్యాంకులో డీడీ తీసి ట్రాన్స్‌కో అధికారులకు అందజేయాలని తెలిపారు.

ప్రశ్న: దీన్‌దయాళ్ పథకంలో ఏమి వర్తిస్తాయి?

జవాబు: దీన్‌దయాళ్ పథకంలో రూ.125లు నిరుపేదలు చెల్లించాలి. వారికి ఇది వరకు విద్యుత్ కనెక్షన్ ఉండకూడదు. వారికి రెండు ట్యూబులైట్లు, అవసరం ఉంటే స్తంభాలను కూడా వేస్తాం.

సాక్షి
ఆదివారం | ఆగస్టు | 27 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ IBPS PO & RRBs Officers Material and Online Practice Tests
→ IB ACIO Success tips, Material, Solved Papers & Online Tests
→ UPSC: CDS Exam (II) 2016 Final Result Released

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

13

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

'ప్లానింగ్ అండ్ ద పూర్' గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy.



జనరల్ స్టడీస్
ఎకానమీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతిపనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో 'లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)'ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. 'బాంబే ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. 'దీర్ఘదర్శి ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహారణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యాలున్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రోవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య "Planned Economy of India"ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే

20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. 'ప్లానింగ్ అండ్ ద పూర్' అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగదత్
4) అమర్త్యసేన్

25. 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్యవిధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్స్ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్

38. 'వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది' అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2

Who is the author of "I Do What I Do"?



N. Vijayender Reddy
Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab 2) Haryana
   3) Uttar Pradesh
   4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett 4) Kelly Link
   5) Margaret Verble





8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA 2) China 3) Japan
   4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey 2) Yemen
   3) Syria 4) Greece
   5) Lebanon
10. September 28th marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris 2) Vienna 3) Rome
    4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul 2) Beijing
    3) Shanghai 4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland 3) Singapore
    4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్.

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.



అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1 నుంచి 7 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్–1గా, 8 నుంచి 14 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్–2గా పేర్కొన్నారు.

పేపర్-1:
1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 7. నిరూపక రేఖాగణితం.

పేపర్-2:
8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు– ఛేదన రేఖలు; 10. క్షేత్రమితి; 11. త్రికోణమితి; 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.


అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు


1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు – వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు–రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు–రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు–సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు–సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.


ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

నాన్నా చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలు పెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ప్లాంక్షన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo
bridge
forest
finger
dragon
bicycle
cricket
booties



b	o	o	t	i	e	s	i	g
b	a	h	u	v	a	q	n	o
a	h	i	p	p	o	m	e	e
s	t	e	k	c	i	r	c	l
m	e	f	i	n	g	e	r	c
d	r	a	g	o	n	w	v	y
i	b	r	i	d	g	e	l	c
z	m	d	s	a	n	w	s	i
l	p	f	o	r	e	s	t	b



దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి



చుక్కలు కలపండి.. రంగులు వేయండి




మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి



దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.



అమెరికాలో సరస్సులో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు



అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది





గణపతికి 56 రకాల నైవేద్యాలు

జనగామ:

జిల్లా కేంద్రంలోని పాతబీటు బజారులో కొలువుదీరిన వినాయకుడికి శనివారం రాత్రి 56 రకాల నైవేద్యాలను సమర్పించారు. తొలుత నిర్వాహకులు, భక్తులు.. స్వామివారికి తీరొక్క పూలమాలలను వేశారు. అనంతరం ప్రత్యేక పూజలు వివిధ రకాల నైవేద్యాలు సమర్పించారు.

వినాయకుడి ఎదుట 56 రకాల నైవేద్యాలు

నిరుద్యోగ యువతను విస్మరిస్తున్న ప్రభుత్వం

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కల్యాణ్‌రాజ్

స్టేషన్‌ఘన్‌పూర్:

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించకుండా వారిని విస్మరిస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మునిగాల కల్యాణ్‌రాజ్ ఆరోపించారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అధికారంలోకి వస్తే లక్ష ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల ముందు చెప్పిన కేసీఆర్ తర్వాత వాటిని పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. విద్యార్థులు, యువత ఆత్మబలి దానాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనా ప్రభుత్వం వారి సంక్షేమాన్ని విస్మరించడం తగదన్నారు. రాష్ట్రం ఏర్పడి ఇప్పటికీ మూడేళ్లు గడుస్తున్నా ఇంతవరకూ డీఎస్సీ నిర్వహించకపోవడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు పలు పథకాలకు టీఆర్ఎస్ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని ఆరోపించారు. డబుల్ బెడ్‌రూమ్, దళితులకు భూపంపిణీ తదితర హామీలు ఇంతవరకూ ఆచరణకు నోచుకోలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేని పక్షంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు నోముల జయపాల్‌రెడ్డి, కందికొండ భిక్షపతి, ఎండీ. మోసీన్‌అలీ, రడపాక భాస్కర్, ఊరడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మునిగాల కల్యాణ్‌రాజ్

నిఘా నేత్రాలు





- ‘ఏనుమాముల’ మార్కెట్‌లో మరింత భద్రత
- ఇప్పటికే 23 సీసీ కెమెరాల ఏర్పాటు
- తాజాగా మరో 20.. పండ్ల మార్కెట్‌లో సైతం 20
- అన్ని యార్డుల్లో అమరిక
- క్రయవిక్రయాల సీజన్‌లోపు అందుబాటులోకి..
- గొడవలు, అల్లర్ల నేపథ్యంలో అధికారుల నిర్ణయం

వరంగల్ సిటీ:

ఏనుమాములలోని వరంగల్ వ్యవసాయ మార్కెట్ భద్రతపై అధికార యంత్రాంగం నజర్ వేసింది. భద్రతకు పెద్దపీట వేస్తూ.. నిఘా పెంచేందుకు సన్నాహాలు చేస్తోంది. మార్కెట్‌లో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుత క్రయవిక్రయాల సీజన్ ప్రారంభంలోపు నిఘా పెంచేలా చర్యలు తీసుకుంటోంది. మార్కెట్‌లో ఇప్పటికే 23 సీసీ కెమెరాలు పనిచేస్తుండగా.. నగర పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఆదేశాల ప్రకారం మరో 20 కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. అలాగే పండ్లు, కూరగాయల మార్కెట్‌లో సైతం మరో 20 వరకు కెమెరాలను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు మొదలుపెట్టారు. త్వరలో అధునాతన సీసీ కెమెరాలు తెప్పిస్తున్నామని.. వాటిని అన్ని యార్డులు, బహిరంగ ప్రదేశాల్లో అమర్చనున్నట్లు చైర్మన్ ధర్మరాజు, కార్యదర్శి ఉప్పుల శ్రీనివాస్ సైతం ధ్రువీకరించారు.

ప్రస్తుతం 23 కెమెరాలు...

మార్కెట్‌లోని ప్రధాన పరిపాలన భవనం, పత్తి, అపరాలు, రైతు విగ్రహం, నాలుగు ప్రధాన కూడళ్లు, మిర్చి, పసుపు, పల్లి యార్డులతోపాటు రెండు గేట్ల వద్ద, గోదాంల సమీపంలో ప్రస్తుతం 23 సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయి. ఇందులో గతంలో వివిధ కారణాలతో సుమారు 10 కెమెరాలు పనిచేయలేదు. ఈ క్రమంలో వాటికి మరమ్మతులు చేసి.. భద్రత బాధ్యతలను సంబంధిత ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న సెక్యూరిటీ గార్డులకు అప్పగించారు. సీసీ కెమెరాలు పనిచేయకపోయినా, వాటిని ఎవరైనా ధ్వంసం చేసినా, దొంగతనానికి గురైన సంబంధిత సెక్యూరిటీ గార్డుల వేతం నుంచి కోత ఉంటుందని అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో అవి పకడ్బందీగా పనిచేస్తున్నాయి. అయితే గతంలో క్రయవిక్రయాల సీజన్‌లో మార్కెట్‌లో నిత్యం గొడవలు జరిగన సందర్భాలు చాలా ఉన్నాయి. రైతులు, అడ్తీదారులు, హమాలీలు రోడ్డెక్కిన ఘటనలు సైతం పోలీసులను ఇబ్బందులకు గురిచేశాయి. ఈ నేపథ్యంలో మరింత నిఘా పెంచాలని.. ఎవరు గొడవ పడినా వెంటనే పుటేజీల ద్వారా గుర్తు పట్టవచ్చని.. మార్కెట్‌లో గుర్తించిన స్థలంలో అధునాతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని యంత్రాంగానికి పోలీసులు సూచించారు. ఈ మేరకు అధికారులు ప్రతిపాదనలు పంపించగా.. మంజూరయ్యాయి. ఇప్పటికే బయోమెట్రిక్, హ్యాండ్ వెయింగ్ మిషన్ల ఏర్పాటు, గుర్తింపు కా ర్డుల జారీతోపాటు నామ్ అమలు కోసం అధికా రులు తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే.

ఎవరికీ తెలియకుండా..



గతంలో పత్తి, మిర్చి సీజన్లలో జరిగిన అల్లర్లు, ఆందోళన దృష్ట్యా ఈసారి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుత సీజన్ ప్రారంభం లోపు మార్కెట్‌లో పూర్తిస్థాయిలో అడుగడుగునా అధునాతన కెమెరాలను ఏర్పాటు చేస్తున్నాం. ఎక్కడ అమర్చామనే విషయం ఎవరికీ తెలియకుండా 15 కెమెరాలు ఏర్పాటు చేసేలా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. మార్కెట్ క్రయవిక్రయాల్లో ఎప్పటికప్పుడు ఏంజరుగుతుందో వీక్షించే విధంగా టీవీలకు అనుసంధానం చేస్తాం. పండ్ల మార్కెట్‌లో కూడా సీసీ కెమెరాలు అమర్చుతాం.

– ఉప్పుల శ్రీనివాస్,
ఏనుమాముల మార్కెట్ కార్యదర్శి

‘సాక్షి’ మైత్రి మహిళా ఆధ్వర్యంలో టైలరింగ్ కోర్సులో శిక్షణ

సాక్షి మైత్రి మహిళ

హన్మకొండ చౌరస్తా: ‘సాక్షి’ మైత్రి మహిళా ఆధ్వర్యంలో ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 27వ తేదీ తేదీ వరకు టైలరింగ్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుంది. ఆసక్తి గల మహిళలు ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. హన్మకొండ పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న శ్రీశైలి బ్యూటీపార్లర్‌లో రూ.2,000 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వివరాలకు 95055 14424 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తారు. నెల రోజులపాటు శిక్షణ కొనసాగుతుంది. మెథడ్ ఆఫ్ కటింగ్, మెథడ్ ఆఫ్ స్టిచ్చింగ్, బేబీ ఫ్రాక్స్, డ్రెస్ పెటికోట్స్, సారీ పెటికోట్స్, స్మాల్ అంబెల్ల టాప్, ఫిష్ అంబెల్ల టాప్, సెమీ గౌన్ టాప్, సెమీ–ఫుల్ పటియాల, బెల్లి ఫ్రాక్ లాప్, రౌండ్ నెక్ బ్లౌజ్, స్క్వైనెడ్ బ్లౌజ్, హై నెక్ బ్లౌజ్, బ్యాక్ ఓపెన్ బ్లౌజ్, కాలర్ నెక్ బ్లౌజ్, ప్యాచ్ వర్క్ బ్లౌజ్, బోట్ నెక్ బ్లౌజ్, ప్రిన్సెస్ కట్ బ్లౌజ్‌లలో శిక్షణ ఉంటుంది.

బతుకమ్మ చీరల పంపిణీని పండుగలా చేపట్టాలి

- ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఎస్పీ సింగ్

జనగామ: బతుకమ్మ చీరల పంపిణీని పండుగలా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఎస్పీ సీఎంగ్ కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ సింగ్ మాట్లాడుతూ వచ్చేనెల 18, 19, 20 తేదీల్లో మహిళలందరికీ చీరలను పంపిణీ చేయాలని సూచించారు. అందుకు తగినట్లుగా పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ వనజాదేవి, డీఆర్వో మాలతి, డీఆర్‌డీఓ పీడీ మేకల జయచంద్రారెడ్డి, ఆర్డీఓ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

‘ఓపెన్ స్కూల్’కు దరఖాస్తుల ఆహ్వానం

తరిగొప్పుల: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ 2017–2018 విద్యాసంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని పాఠశాల కో ఆర్డినేటర్ మొగిలిచర్ల చంద్రమౌళి, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ కనుకయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి విద్యార్హతలు లేకున్నా పదవ తరగతి పాసైన వారు ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్లు పొందవచ్చు అన్నారు. చివరి గడువు సెప్టెంబర్ 3 వరకు ఉందని, అపరాద రుసుముతో 13 వరకు పొందవచ్చన్నారు. పూర్తి వివరాల కోసం 9949295771, 9703963927 నంబర్లలో సంప్రదించాల్సిందిగా కోరారు.

కోదండరామ్‌కు ఘనస్వాగతం

జనగామ అర్బన్: తెలంగాణ రాజకీయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్‌కు మండలంలోని పెంబర్తి విద్యార్థి జేఏసీ నాయకులు, గ్రామస్తులు శనివారం సాయంత్రం ఘనస్వాగతం పలికారు. కోదండరాం వరంగల్ పర్యటనకు వస్తున్న క్రమంలో ఆయనకు స్వాగతం పలికిన నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ జిల్లా కన్వీనర్ బాల్దె మహేందర్, గ్రామస్తులు సోమనర్సింహాచారి, ఆంజనేయులు, అజయ్‌రెడ్డి, మధు, కుమార్, ప్రశాంత్, శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కోదండరామ్‌ను సన్మానిస్తున్న నాయకులు



హలో సాక్షి..

పాలకుర్తి : 9989758015,	గుండాల : 9010009975
పాలకుర్తి టౌన్ : 9441334217	కొడకండ్ల : 9010923053,
తొర్రూరు : 9000297257,	దేవరుప్పుల : 9705346397
తొర్రూరు రూరల్: 8897137372	పెద్ద వంగర : 9550878115

సేవలో ఆదర్శంగా..



కల్పవృక్షం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న దృశ్యం



సంస్థ ఆధ్వర్యంలో శ్రమదానం చేస్తున్న గ్రామస్తులు

- స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో చెర్లపాలెం వాసి
- పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న వైనం

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి



పల్లెలు అభివృద్ధి చెందినప్పుడే దేశం వృద్ధిలోకి వస్తుంది. దానిలో భాగంగానే కల్పవృక్షం స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేశాను. ప్రతి గ్రామంలో వ్యక్తులు సేవా కార్యక్రమాలు చేపడితే పల్లెలు వృద్ధిలోకి వస్తాయి.

– అనుమాండ్ల కృష్ణారెడ్డి, కల్పవృక్షం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు

తొర్రూరు రూరల్: ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడతడు. పర్యావరణ రక్షణకు హరిత ఉద్యమకారుడతడు, వృద్ధులకు ఊతకర్రగా, విద్యార్థులకు ఉత్తమ ఉపాధ్యాయుడిగా, గ్రామస్తులకు అందరివాడుగా ఉంటూ సమాజ సేవలో తరిస్తున్నాడు. కల్పవృక్షం స్వచ్ఛంద సంస్థ పేరిట కార్యక్రమాలు చేపడుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన అనుమాండ్ల కృష్ణారెడ్డి గత కొన్నేళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. సొంతలాభం కొంత మాని పరుల కోసం పాటుపడఓయ్ అన్న సూక్తిగా నిదర్శనంగా నిలుస్తున్న సేవా కృష్ణుడిపై ఆదివారం ప్రత్యేక కథనం..

సేవా కార్యక్రమాల్లో ముందంజ..

విద్యావంతులకు నిలయమైన చెర్లపాలెం గ్రామంలో గత పదేళ్ల క్రితం కల్పవృక్షం స్వచ్ఛంద సంస్థ పురుడు పోసుకుంది. గ్రామాన్ని వివిధ రంగాల్లో ముందుంచాలనే సంకల్పం సంస్థ ఏర్పాటుకు కారణమైంది. నడిచేందుకు ఇబ్బందులు పడుతున్న వృద్ధులకు 300 ఊత కర్రలు అందించి దాతృత్వం చాటాడు. అంతేకాదు గ్రామంలో కూర్చుని కబుర్లు చెప్పుకునేందుకు వీలుగా వాడవాడలా దాతల సహకారంతో బెంచీలు ఏర్పాటుకు కారణమయ్యాడు. ఖాళీ సమయాల్లో విద్యార్థులకు భోదన చేసి విద్యాదానం చేశాడు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో తిరుగుతూ బోధన కొనసాగించాడు. అంతేకాదు ఉదయం నాలుగు గంటలకే లేచి విజిల్ వేస్తూ గ్రామస్తులను రోజువారి పనులకు ఉద్యుక్తులను చేయడం ఆయన దినచర్యలో భాగంగా మారింది. అకాలంగా మృతి చెందిన కుటుంబాలకు బియ్యం, వంట సామాగ్రి, ఆర్థిక సాయం అందిస్తూ ఆసరాగా నిలుస్తున్నాడు. మద్యం మహమ్మారి గ్రామాన్నుంచి తరిమేయాలని పేర్కొంటూ అవగాహన కార్యక్రమాలు కల్పిస్తు ఔరా అన్పిస్తున్నాడు.

మొక్కలు నాటుతూ...

గ్రామాల్లో చెట్లు నానాటికీ తగ్గిపోతున్న దశలో పల్లెల్లో పర్యావరణ స్పృహ కల్పించాలని గ్రామస్తుడు కృష్ణారెడ్డి తలిచాడు. దానిలో భాగంగా గ్రామ గ్రామాన తిరుగుతూ మొక్కలు నాటించే కార్యక్రమాన్ని భుజానెత్తుకున్నాడు. స్వగ్రామంతో పాటు మండల కేంద్రంలో వివిధ రకాల మొక్కలు నాటి పర్యావరణ విశిష్టతను చాటాడు. ప్రతీ గ్రామంలో సేవా దృక్పథంతో వ్యక్తులు వ్యవహరిస్తే గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుందనడంలో అతిశయోక్తి లేదు.

పందుల స్వైర విహారం



తొర్రూరు: మండల కేంద్రంలో బీరప్పనగర్‌లో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. కాలనీలో పందులు ఇంటి ఆవరణలోకి వచ్చి విచ్చల విడిగా తిరిగి మొక్కలను చిందర వందర చేస్తున్నాయని కాలనీ వాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, స్పందించి పందుల బెడద తీర్చాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9989758015

న్యూస్ బాక్స్

బాంబ్ స్క్వాడ్ అధికారుల తనిఖీలు

తొర్రూరు: ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బాంబ్ స్క్వాడ్ అధికారులు శనివారం డివిజన్ కేంద్రంలో తనిఖీలు చేశారు. ప్రధానంగా పట్టణంలో గణనాథుల మండపాలు, పట్టణంలోని బస్టాండ్, గాంధీ, అంబేద్కర్, అమరవీరుల, పాలకేంద్రం వంటి సెంటర్లల్లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా బాంబ్ స్క్వాడ్ బృంధం అధికారులు అంజయ్య, రామయ్య, మహేష్ మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా తనిఖీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

తొర్రూరు: మదర్ థెరిస్సా జయంతి వేడుకలను డివిజన్ కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధారావత్ రాజేష్‌నాయక్ మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడార. కార్యక్రమంలో ఈఓ కరుణాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు బిజ్జాల అనిల్‌కుమార్, సురేందర్, శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

తొర్రూరు: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం పంపిణీ చేశారు. డివిజన్ కేంద్రానికి చెందిన విజయసింహారెడ్డికి రూ. 1.25 లక్షలు, మహమ్మద్ అబ్బాస్‌కు రూ. 50 వేలు, వెలికట్టకు చెందిన రామక్కకు రూ. 25వేల చోప్పున మంజూరైన చెక్‌లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్నావారిని అదుకునేందుకు సీఎం రిలీఫ్‌ఫండ్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో సోమయ్య, నేహ్రూ నాయక్, నరేందర్‌రెడ్డి, కొమురయ్య, రాజేష్‌నాయక్, మంగళపెల్లి శ్రీను, రామిని శ్రీను, మాద్గుల నట్వర్, బిజ్జాల అనిల్ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12లో

సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి



గర్భిణులకు ఆర్థికసాయం అందజేస్తున్న ఎంపీపీ సోమయ్య

తొర్రూరు: బాల వికాస వంటి స్వచ్ఛంద సంస్థలు చేపడుతున్న ప్రజా సేవ కార్యక్రమాల్లో అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యం కావాలని ఎంపీపీ కర్నె సోమయ్య అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని లయన్స్ భవనంలో బాల వికాస వారి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవాగహన సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నిరుపేదలు, అనాథలు, వితంతువులు, గర్భిణీ, బాలింత వంటివారి కోసం చేయూతనిచ్చేందుకు బాల వికాస చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం గర్భిణీ మహిళలకు పౌష్టికాహారానికి సంబంధించిన డబ్బులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సాయిభార్గవ్, కళావతి, సత్యవేదమణి, బాల వికాస ప్రతినిధులు రమా, సుకన్య, యశోద, రమా, మమత, హైమ, శైలాజ, సరిత, శోభ, స్వరూప, ప్రభాకర్, రమేష్ పాల్గొన్నారు.

రేపటి నుంచి ఎస్సీ రుణాల లబ్ధిదారుల ఎంపిక

దేవరుప్పుల: 2017– 18 సంవత్సరానికిగానూ ఎస్సీ కార్పొరేషన్ రుణ లబ్ధిదారుల ఎంపిక కోసం ఈ నెల 28 వ తేదీ నుంచి 31 వరకూ గ్రామ సభలు నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ వడ్డెపల్లి ఉమామహేశ్వర్ తెలిపారు. ఆంధ్రాబ్యాంకు దేవరుప్పుల, ఏపీజీవీబీ సింగరాజుపల్లి పరిధిలో 28 న మున్‌పహాడ్, గొల్లపల్లి, చిన్నమడూరు,అప్పిరెడ్డిపల్లె, 29 న కామారెడ్డిగూడెం, కడవెండి, పెద్దమడూరు, సింగరాజుపల్లి, 30 సీతారాంపురం, ధర్మాపురం, రామరాజుపల్లి, నీర్మాల,ధారావత్‌తండా, 31న దేవరుప్పుల, కోలుకొండ, చౌడూరు, మాదాపురంలోని పంచాయతీ కార్యాలయాలవద్ద జరిగే గ్రామ సభలకు దరఖాస్తుదారులు తమ ధృవీకరణ పత్రాలతో విధిగా హాజరు కావాలన్నారు.

ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలి

తొర్రూరు: ఎస్సీ వర్గీకరణకు వందరోజుల్లో చట్టభద్రతను కల్పిస్తామని ఇచ్చిన హామీకి కేంద్ర బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని ఎమ్మార్పీఎస్ మానుకోట జిల్లా ఇన్‌చార్జి ఏపూరి వెంకటేశ్వర్‌రావు మాదిగ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీ అధికారంలోకి వచ్చినా ఎటువంటి స్పందన లేదన్నారు.



ఎమ్మెల్యేగా నిలబడే అర్హత 'జంగా'కు లేదు


మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

తొర్రూరు: అవినీతి, అక్రమాలు చేసిన చరిత్ర కలిగిన కాంగ్రెస్ నాయకుడు జంగా రాఘవరెడ్డికి అసలు ఎమ్మెల్యేగా పోటి చేసే అర్హతే ఉండదని టీఆర్ఎస్ పార్టీ మండల అభివృద్ధి కమిటి చైర్మెన్ డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మెన్ నకిరకంటి కొమురయ్య అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ డీసీసీబీ బ్యాంకులో జరిగిన అక్రమాలపై ప్రభుత్వ అధికారులే విచారణ చేసి 7కోట్లపైగా రాఘవరెడ్డి దుర్వినియోగానికి పాల్పడినట్లుగా కోర్టుకు నివేదిక సమర్పించిందని, త్వరలో వెల్లడికానున్న కోర్టు తీర్పుతో పాలకవర్గమంత రద్దు కానుందన్నారు. తను చేసిన అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు తరుచూ జంగా రాఘవరెడ్డి కోర్టుకు వెళ్తూ స్టేలు తెచ్చుకోవడం సిగ్గు చేటన్నారు. సమావేశంలో రాజేష్‌నాయక్, శ్రీను, అనిల్, సోమన్న, వీరభద్రారావు, అంకూస్, మహ్మద్ జలీల్,మల్లేష్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

విమర్శించే హక్కు'జంగా' కు లేదు

పెద్దవంగర: ఎమ్మెల్యే దయాకర్‌రావును విమర్శించే నైతిక హక్కు జంగాకు లేదని టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జాటోతు నెహ్రూ విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాటోతు నెహ్రూ మాట్లాడుతూ ఎమ్మెల్యే అభివృద్ధే ధ్యేయంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే మరే నియోజకవర్గంలో చేయనంత అభివృద్ధి పాలకుర్తి నియోజకవర్గంలో చేశాడన్నారు. కార్యక్రమంలో రామచంద్రయ్య శర్మ, జెడ్పీటీసీ జాటోతు కమలాకర్, మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, శ్రీనివాస్, సర్పంచ్‌లు సుధీర్, డి. సాయిలు తదితరులు పాల్గొన్నారు.

'వెనుకబడిన తరగతులపై వివక్ష తగదు'

దేవరుప్పుల: ప్రభుత్వ బడ్జెట్, సంక్షేమ పథకాల అమలులో వెనుకబడిన తరగతుల పట్ల పాలకవర్గాలు వివక్షత చూపుతున్నాయని వెనుకబడిన తరగతుల సంఘం జిల్లా కన్వీనర్ సాంబరాజు యాదగిరి ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ఎంబీసీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన 105 కులాలకు 34 శాతం జనాభా కలిగి ఉందన్నారు. ఈ నెల 31 జనగామలోని జూబ్లీ ఫంక్షన్‌హాల్‌లో తలపెట్టిన జిల్లా సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఇంటర్వ్యూ

మండలంలో 240 హెక్టార్లలో వరి సాగు

ఏ. కిరణ్, మండల ఏఓ



పెద్దవంగర: మండలవ్యాప్తంగా 240హెక్టార్లలో వరి సాగయిందని మండల ఏఓ ఏ. కిరణ్ సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ప్రశ్న: మండలంలో వరి సాధారణ సాగు ఎంత?

జవాబు: 1200ఎకరాల్లో వరి సాగవుతుంది.

ప్రశ్న: ప్రస్తుత సీజన్‌లో వరిని ఆశించే చీడ పీడలేమిటి?

జవాబు: మొగి పురుగు ఎక్కువ ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకై కెల్డన్ ఎస్‌పీ మందును పిచికారి చేస్తే ఫలితం ఉంటుంది.

ప్రశ్న: పత్తి దిగుబడికి ఏయే చర్యలు చేపట్టాలి?

జవాబు: పత్తిని రసం పీల్చు పురుగు ఎక్కువగా ఆశించి దిగుబడిపై ప్రభావం చూపుతుంది. దీని నివారణ నిమైల్ స్ప్రైడ్ మందును నీటిలో కలిపి స్ప్రే చేయాలి.

అడ్డుకట్ట వేయరూ..

పెద్దవంగర: మండలంలోని చిట్యాల గ్రామ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడను గ్రామస్తులు తవ్వారు. పాఠశాల ఆవరణలోనే ఆరోగ్య ఉప కేంద్రం ఉండడంతో లోపలికి ప్రవేశించేందుకు గోడకు కన్నం చేశారు. దీంతో పాఠశాల ఆవరణలోని మొక్కలను పశువులు, మేకలు మేస్తున్నాయి. గోడను పూడ్చి పాఠశాలకు గేటును ఏర్పాటు చేయాలని స్థానికులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.



కొలువుదీరిన గణనాథులు

తొర్రూరు: వినాయక చవితి పండుగను పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా డివిజన్ కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో వాడ వాడన గణనాథులు శుక్రవారం కొలువుదీరాయి. పలు యువజన సంఘాలు, యూనియన్లు, స్వచ్ఛంద సంస్థలు, కుల సంఘాల వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి వేడుకల్లో రంగు రంగు పువ్వులు, క్లాత్‌లతో అలంకరించిన మండపాల్లో అర్చకుల చేత ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేయించి గణపతులను ప్రతిష్టించారు. తొర్రూరులో స్వామి వివేకనంద సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణపతి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు.

గుండాల: వినాయక చవితిని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలలో గణనాథులు కొలువు తీరారు. మండల వ్యాప్తంగా 117 గణేష్ మంటపాలను నెలకొల్పగా ఇప్పటి వరకు 97 మంటపాలు మైక్ అనుమతి పొందినట్లు పోలీసులు తెలిపారు. మండలంలోని వెల్మజాల గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ మంటపంలో స్థానిక ఎంపీపీ సంగి వేణుగోపాల్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొడకండ్ల: మండలంలోని అన్ని గ్రామాల్లో వాడవాడలా గణేష్ నవరాత్రోత్సవాలను నిర్వహిస్తున్నారు. వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు వైభవంగా జరుపుకొని వినాయకునికి సంప్రదాయాలకనుగుణంగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

దేవరుప్పుల: వినాయకచతుర్దసి పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లోని కూడలి ప్రాంతాల్లో తలపెట్టిన నవరాత్రోత్సవాలతో గణనాథుడి స్మరణ మొదలైంది. శుక్రవారం, శనివారం రోజు భక్తజనమండలి,యువజన సంఘాల ఆధ్వర్యంలో పూజారుల ప్రత్యేక పూజల అనంతరం విరివిగా గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేశారు.


తొర్రూరు: పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దయాకర్‌రావు

పాలకుర్తి/పాలకుర్తిటౌన్: వినాయక చవితిని పురస్కరించుకుని నియోజకవర్గంలోని తొర్రూరు. రాయపర్తి, కొడకండ్ల, పాలకుర్తి, దేవరుప్పుల మండలాల్లోని గ్రామ గ్రామాన వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. సుధూర ప్రాంతాల నుండి కొనుగోలు చేసిన వినాయక విగ్రహాలను వాహనాల్లో తీసుకు వచ్చి డప్పు చప్పుళ్లతో ప్రత్యేకంగా అలంకరించిన నవరాత్రి మండపాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు.

పాలకుర్తి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. పాలకుర్తి గుడి వాడ చౌరస్తాలో భారీ వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులతో తరలి వచ్చి పూజలు నిర్వహించారు. ముదిరాజ్ యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి పూజలు నిర్వహించారు.

అభివృద్ధి పనుల పేరిట ఇసుకదందా తగదు

దేవరుప్పుల: నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనుల పేరిట మండలంలోని వాగుల నుంచి ఇసుక దందా తగదని సీపీఐ మండల కార్యదర్శి బిల్లా తిరుపతిరెడ్డి ఆరోపించారు. శనివారం తెల్లవారుజాము నుంచే కడవెండి వాగులో నుంచి విచ్చలవిడిగా ఇసుక తరలిస్తుండగా సీపీఐ ఆధ్వర్యంలో రైతులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాల నుంచి ఇసుక మాఫియా నుంచి దేవరుప్పుల మండలంలోని రైతులు ఇసుక వనరులను పరిరక్షించుకున్నారని, అలాంటి ఇసుకను పక్కమండలాలకు ఇష్టానుసారంగా పంపించే ప్రజాప్రతినిధులు, అధికారుల చర్య తగదన్నారు. అనంతరం కడవెండిలో ఇసుక రవాణా నిలిపివేయాలని రైతులు తహసీల్దారు వీరాస్వామికి వినతి పత్రం అందజేశారు. ఈయన వెంట రైతులు ఆంజనేయులు, ఎల్లయ్య, కొండయ్య, మహేష్, సత్యనారాయణ. రవి ,యాదగిరి పాల్గొన్నారు.

'కస్తూర్బా' సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

దేవరుప్పుల: కస్తూర్బాగాంధీ గురుకుల ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీఎస్‌యూటీఫ్ జనగామ జిల్లా కార్యదర్శి కందుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయం వద్ద ఈ నెల 28 న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద తలపెట్టిన ఆందోళన పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ మండల కార్యదర్శి ఎం రాము, మల్లిఖార్జున్, శ్రీదేవి,రాజ్యలక్ష్మీ, నీల, సుమలత,సరోజ, వనజ తదితరులు పాల్గొన్నారు.

పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ

పాలకుర్తి: సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో జరుగునున్న గొల్ల కురుమ విద్యార్థుల పోరుబాట సభ పోస్టర్‌ను మండలంలోని దర్దేపల్లి గ్రామంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గొల్లకుర్మ విద్యార్థుల సంఘం రాష్ట్ర నాయకుడు వెంకటేశ్వర్లు మాటాడారు. ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వెండితెర



తొర్రూరు
సినిమాలు
వెంకటేశ్వర: ఫిదా – 8978044593
రామకృష్ణ: నేనేరాజు నేనేమంత్రి – 9440480076
అశ్విని: జయ జానకీ నాయక– 9848005216
పాలకుర్తి:తిరుమల పిక్చర్ ప్యాలెస్– నేనేరాజు నేనేమంత్రి – 9676062114

'హామీలతో పబ్బం గడుపుతున్న ప్రభుత్వం'

కొడకండ్ల: మోసపూరిత హామీలతో రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం పబ్బం గడుపుతుందని డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. మండలంలోని మొండ్రాయి గ్రామంలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించిన అనంతరం జరిగిన సమావేశంలో జంగా మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలు ప్రకటనలకే పరిమితమైనాయని, మూడేళ్లు గడిచినా కూడా హామీల అమలులో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 30 మంది యువకులు జంగా సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కుందూర్ మురళీధర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోతి ఉప్పలయ్య, కీసర ఉమేందర్‌రెడ్డి, నాయకులు సోమనర్సయ్య, ఉప్పలయ్య, చెంచు యాదగిరి, హేమాని, సోమేశ్వరచారి,ధర్మానాయక్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

దేవరుప్పుల: రాజకీయాలకతీతంగా నియోజకవర్గంలోని అభాగ్యులకు అండగా నిలుస్తానని డీసీసీబీ చైర్మన్, టీపీసీసీ శాశ్వత ఆహ్వానితులు జంగా రాఘవరెడ్డి అన్నారు. శనివారం ధర్మాపురంలో గుగులోతు అమ్రి అకాల మరణం పొందగా ఆ కుటుంబాన్ని ఆయన పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈయన వెంట జెడ్పీటీసీ నల్ల అండాళు శ్రీరాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోతి ఉప్పలయ్య, గండిపెల్లి యాకయ్య, జాటోతు రవి, దొపాటి నర్సయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి: మండలంలోని శాతపురం గ్రామంలో వంగపల్లి సాయిలు, పాలకుర్తిలో కారోబార్ చిదిరాల సోమనారాయణ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి శనివారం పరామర్శించారు.మల్లారెడ్డి, రఘు, సత్యనారాయణ, పెంటయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

'డబుల్'తో మోసం చేస్తున్న ప్రభుత్వం

కొడకండ్ల: రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో పేదలను మోసం చేస్తుందని సీపీఎం జనగామ జిల్లా నాయకులు ఏదునూరి వెంకట్రాజం, సింగారపు రమేష్, మద్దెపురం రాజులు అన్నారు. శనివారం మండలకేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లపై ప్రచార పటాటోపం, శంకుస్థాపనలు తప్ప పురోగతి లేదన్నారు. జిల్లాలో దాదాపు 50 వేల మంది నిరుపేదలు సొంత గృహాలు లేకుండా ఉన్నట్లు గుర్తించిన ప్రభుత్వం గడిచిన మూడేళ్లలో వంద ఇండ్లను కూడా నిర్మించలేదని విమర్శించారు.



కంప్యూటర్ విద్య కలేనా?

- బోధకులు లేక పాఠశాలల్లో నిరుపయోగంగా కంప్యూటర్లు
- సాంకేతిక విద్యకు దూరమవుతున్న విద్యార్థులు
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

స్టేషన్‌ఘన్‌పూర్:

ప్రస్తుత సమాజంలో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరిగా మారింది. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ ఆఫీసులు, పరిశ్రమలు ఎందులోనైనా కంప్యూటర్ అనివార్యమైంది. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు కంప్యూటర్ విద్య విధిగా అవసరం. ఒకప్పుడు అఆలు రాని వారిని నిరక్ష్యరాస్యులనే వారు. ఇప్పుడు కంప్యూటర్ పరిజ్ఞానం లేనివారిని అదేకోవలోకి చేర్చే అవకాశాలున్నాయి. కంప్యూటర్ విద్య ప్రాముఖ్యతను గుర్తించిన గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాల్లో చదివే విద్యార్థులకు విధిగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో దాదాపు పన్నెండేళ్ల క్రితం ఉన్నత పాఠశాలల్లో లక్షల రూపాయలు ఖర్చు చేసి కంప్యూటర్లను ఏర్పాటు చేసింది. అయితే బోధకులుగా పర్మినెంట్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించకపోవడం, పార్ట్‌టైం ఇన్ స్ట్రక్టర్లకు వేతనాలు ఇవ్వకపోవడంతో కంప్యూటర్ విద్యకు ఆదిలోనే హంసపాదు ఏర్పడింది. కంప్యూటర్ విద్యను నేర్చుకుందామని ఆశపడిన పేద విద్యార్థులకు మూన్నాళ్ల ముచ్చటగా మారింది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటుండగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆ అవకాశం లేకుండా పోతుంది.

నాలుగేళ్లుగా..

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కంప్యూటర్లు దాదాపు నాలుగేళ్లుగా నిరుపయోగంగా ఉంటున్నాయి. మొదట్లో ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను బోధించడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు సంతోషించారు. అయతే కంప్యూటర్ విద్యను బోధించే ఇన్‌స్ట్రక్టర్‌లకు వేతనాలు అందించకపోవడంతో వారు విధులకు రావడం లేదు. దాంతో నాలుగేళ్లుగా కంప్యూటర్‌లు మూలన పడినాయి.యోజకవర్గ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పరిస్థితి ఇలాగే ఉంది. ఉమ్మడి స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు మండలాల్లో 16 ఉన్నత పాఠశాలలుండగా అన్ని పాఠశాలలలో పరిస్థితి షరామామూలుగానే ఉంది. లింగాలఘనపురంలో 10, రఘునాథపల్లిలో 14, జఫర్‌గడ్‌లో 7 ప్రభుత్వ ఉన్నతపాఠశాలున్నాయి. ఆయా పాఠశాలల్లో చదివే విద్యార్థులు కంప్యూటర్ విద్యకు నోచుకోవడం లేదు.



ఇప్పగూడెం జెడ్పీఎస్ఎస్‌లో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్లు

వృథాగా ఉంటున్నాయి



మా పాఠశాలల్లో కంప్యూటర్లు వృథాగా ఉంటున్నాయి. కంప్యూటర్ నేర్పించే సార్ రావడం లేదు. ప్రైవేటు స్కూళ్లలో చదివే మా స్నేహితులు కంప్యూటర్ నేర్చుకుంటున్నారు. నాకు కూడా కంప్యూటర్ నేర్చుకోవాలని ఎంతో ఆశగా ఉంది. కంప్యూటర్ సార్లను ఏర్పాటు చేసి నేర్పిసే బావుంటుంది. **- వి.స్పందన, 8వ తరగతి, ఇప్పగూడెం**

ప్రైవేట్ ఇన్‌స్టిట్యూట్లకు వెళ్లలేము



ప్రైవేట్ ఇనిస్టిట్యూట్‌లో కంప్యూటర్ కోచిం గ్ వెళ్లాలంటే రూ.వేలల్లో ఫీజులున్నాయి. అంత ఖర్చు పెట్టి నేర్చుకోలేం. మా బడిలో ఉన్న కంప్యూటర్లు వృథాగా ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలి.

- ఎన్.భార్గవి, 10వ తరగతి, ఇప్పగూడెం జెడ్పీఎస్ఎస్

డీఈఓ దృష్టికి తీసుకెళ్లాను



కంప్యూటర్ విద్యను బోధించే ఇన్‌స్ట్రక్టర్లను వేతనాలు రాకపోవడంతో వారు రావడం లేదు. దాంతో కంప్యూటర్లు వృథాగా ఉంటున్న విషయం వాస్తవమే. ఈ విషయాన్ని ఇప్పటికే జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లాను.

- లక్ష్మయ్య, ఎంఈఓ

లోకల్ వాయిస్

కోతుల బెడదను అరికట్టాలి



చిల్పూరు: మండల కేంద్రంలో కోతుల బెడద తీవ్రతరం అయింది. బుగులు వెంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తుల చేతిలో కవర్లు కనిపిస్తే చాలు మీదపడి గుంజుకుపోతున్నాయి. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి.

మాచర్ల రాజు, పల్లగుట్ట

అన్ని సరుకులు ఇవ్వాలి



చిల్పూరు: రేషన్ షాపుల్లో అన్ని సరుకులు ఇచ్చే విధంగా ప్రభుత్వం చొరువచూపాలి. నిరుపేదలు ఎక్కువ శాతం రేషన్ సరుకులపై ఆధారపడి జీవిస్తున్నారు. రేషన్ ద్వారా సరుకులు ఇస్తే పేదలకు న్యాయం జరుగుతుంది.

- పులి నర్సమ్మ, ఘన్‌పూర్

ఘనంగా నేహశ్రీ మహిళా పొదుపు సంఘం వార్షికోత్సవం

రఘునాథపల్లి: మండలంలోని మేకలగట్టు శివారు గిద్ద బండతండాకు చెందిన నేహశ్రీ మహిళా పొదుపు సంఘం మహిళలు సక్రమంగా పొదుపు చేస్తూ, శ్రీనిధి, బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలతో స్వయం ఉపాధి పొందుతూ స్వావలంభన దిశగా అడుగులు వేస్తున్నారు. కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్న ఈ మహిళలు తమ సంఘ ఆరవ వార్షికోత్సవ సమావేశాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆరేళ్లలో సఘం రూ 1,75,700 ఆదాయంతో ఆర్థికాభివృద్ధి చెందింది. ఇటీవల మృతి చెందిన సంఘం సభ్యురాలు బానోతు నీలమ్మ మృతి పట్ల సభ్యులు సంతాపం తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సాయం చేశారు. అనంతరం గ్రామాఖ్య సంఘం, మండల సమాఖ్య, జిల్లా సమాఖ్యలకు మెమెంటోలు అందజేశారు. కార్యదర్శులను మహిళలు మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామాఖ్య సంఘం అధ్యక్షురాలు గోపగోని స్వరూప మాట్లాడుతూ గ్రూపును సక్రమంగా నిర్వహిస్తూ తక్కువ సమయంలో రూ.1.75లక్ష ఆదాయం వచ్చేలా కృషి చేసిన సంఘం అధ్యక్షురాలు లతశ్రీ అందరికి ఆదర్శంగా నిలిచిందన్నారు. సమావేశంలో సంఘం అధ్యక్షురాలు బానోతు లతశ్రీ, కార్యదర్శి లకావత్ సుజాత, గ్రామాఖ్య సంఘం ఉపాధ్యక్షురాలు అరూరి లక్ష్మి, ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల మహేంద్ర, సీఏ బండారి సోమన్న, సైనాజ్‌బేగం, ఇల్లెందుల మహేంద్ర, భూక్య ధర్మి, స్వర్ణలత, లక్ష్మి, జమున పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతోనే గుర్తింపు

చిల్పూరు: సేవా కార్యక్రమాలతోనే పేరు ప్రతిష్టలు పెరుగుతాయని అం దుకు నిదర్శనం మధర్‌థెరిస్సా అని ప్రతి ఒక్కరూ ఆమె బాటలో నడవా లని హెచ్‌ఎం ముచ్చ రాజిరెడ్డి అన్నారు. మండలంలోని దేవాయితండా ప్రాథమికోన్నత పాఠశాలలో మదర్‌థెరిస్సా 107వ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్‌థెరిస్సా ఎలాంటివి ఆశించకుండా సేవా కార్యక్రమాలతో పేరుప్రతిష్టలు సంపాదించిందన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రసంగ పోటీలను నిర్వహించగా నవీన్, వైష్ణవిలు బహుమతులను గెలుచుకున్నారు. సమావేశంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, అనీల్‌కుమార్, రమేశ్, వెంకటయ్య, పాల్గొన్నారు.

రోడ్డును బాగుచేయాలి



చిల్పూరు: స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తానేదార్‌పల్లిలో మిషన్ భగీరథ కోసం ఇటీవల సీసీరోడ్డును పగుల గొట్టి వదిలి వెళ్లారు. దీంతో వాహనాలపై వెళ్లే వీలు లేకుండా పోయింది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 97053 46402

న్యూస్ బాక్స్

ఆర్‌డీఓకు వినతి

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రం శివారులోని పల్లగుట్ట క్రాస్‌రోడ్డు సమీపాన దళితుల జీవనోపాధి కోసం కోళ్ల ఫారాల నిర్వహణకు మూడు దశాబ్దాల క్రితం ప్రభుత్వం కేటాయించిన స్థలాలకు సంబంధించి పట్టాలివ్వాలని కోరుతూ స్థానిక దళిత కోళ్ల ఫారాల అభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ మాలతికి శనివారం వినతిపత్రాన్ని అందించారు. అనంతరం సంఘం అధ్యక్షుడు కలకోల యాదగిరి, కార్యదర్శి సింగపురం మోహన్ విలేకర్లతో మాట్లాడారు. దళితులకు జీవనోపాధి కోసం దాదాపు 35 ఏళ్ల క్రితం 24 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి 12 ఎకరాల 35 గుంటల స్థలంలో కోళ్ల ఫారాల ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించారన్నారు. కోళ్లఫారాల నిర్వహణ ఇబ్బందిగా మారడంతో అప్పుల పాలయ్యామన్నారు. వినతిపత్రం ఇచ్చినవారిలో సంఘం ఉపాధ్యక్షుడు చింత వెంకటస్వామి, జీడి ఎల్లయ్య, బాధ్యులు చింత భాస్కర్, జీడి ఆనందం, అయిలపాక జేమ్స్, వెంకటేశం, లాజర్, యాకయ్య, చంద్రయ్య, కొమురయ్య, వెంకటయ్య, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

మండల సమాఖ్య వార్షిక ఆదాయం రూ.7.91 లక్షలు

లింగాలఘణపురం: మండలంలోని శుభాంజలి మండల సమాఖ్య వార్షిక ఆదాయం రూ.7,91,712 ఆదాయం వచ్చినట్లు 8వ వార్షిక సమావేశంలో సమాఖ్య అధ్యక్షకార్యదర్శులు రాధిక, అనిత ప్రకటించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో శుభాంజలి మండల సమాఖ్య వార్షిక సమావేశం ఏపీఎం శంకరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గత ఏడాదిగా మండల సమాఖ్య ఆదాయ వ్యయాలను అధ్యక్షకార్యదర్శులు ప్రకటించగా ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం డీపీఎం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాటాడారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఈ సందర్భంగా శుభాంజలి మండల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా కొయ్యాడ రాధిక (నెల్లుట్ల), కార్యదర్శిగా కందుల భాగ్యలక్ష్మి (కొత్తపల్లి), ఉపాధ్యక్షురాలిగా కొత్తపల్లి వీణ (చీటూరు) సహాయ కార్యదర్శిగా గండి బుచ్చమ్మ (వడిచర్ల), కోశాధికారిగా స్వప్న (కళ్లెం)కు చెందిన వారిని ఎన్నుకున్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12లో

మన స్టేషన్ ఘన్‌పూర్
సాక్షి జనగామ
ఆదివారం | ఆగస్టు | 27 | 2017



వెండితెర



స్టేషన్ ఘన్‌పూర్
మహాలక్ష్మీ-
అర్జున్ రెడ్డి
లక్ష్మీ-
నేనే రాజు నేనే మంత్రి

గ్యాస్ సమాచారం

రఘునాథపల్లి: భారత్ గ్యాస్ 26న బుక్ చేసుకున్న వినియోగదారులకు జూలై 29న గ్రామీణ ప్రాంతాల వారికి 30వ తేదీన అందజేస్తారు. ఫోన్ : 08716 230884

జఫర్‌గఢ్: హెచ్‌పీ గ్యాస్ 26న బుక్ చేసుకున్న జూలై 28న గ్రామీణ ప్రాంతాల వారికి 29న అందజేస్తారు. ఫోన్ : 08711 230337

గదులు నిర్మించాలి

చిల్పూరు: మండలంలోని రాజవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల శిథిలావస్తకు చేరింది. అదనపు గదులు లేక పోవడంతో చిన్నారి విద్యార్థులు బిక్కుబిక్కు మంటూ కూలిన పైకప్పు కిందే చదువుతున్నారు. వర్షం వస్తే సెలవే. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



వాడవాడలా కొలువుదీరిన గణనాథులు



రఘునాథపల్లి: యువకులతో మాట్లాడుతున్న డీసీపీ వెంకన్న



స్టేషన్‌ఘన్‌పూర్: పూజల్లో పాల్గొన్న ఉమాశంకర్



చిల్పూరు: పూజల్లో పాల్గొన్న ఎస్సై

చిల్పూరు: మండలంలో శుక్రవారం నుంచి గణేష్ నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామగ్రామాల్లో వివిద ఆకృతులతో గణనాథులకు పూజలు నిర్వహించారు. ఘన్‌పూర్‌లో శ్రీగణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మట్టి గణేశ్ విగ్రహ పూజా కార్యక్రమంలో ఎస్సై కరుణాకర్, గడ్డం కృష్ణమూర్తి,శ్రీను, సురేందర్, సత్యనారాయణ, ప్రభాకర్, శారద, కార్తీక్ పాల్గొన్నారు.

వెంకటాద్రిపేట: గ్రామంలో అర్చకులు చొల్లేటి రాజేశ్వర శర్మ వేద మంత్రాల నడుమ సర్పంచ్ చల్లా మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పూజాకార్యక్రమాలను నిర్వహించారు.

మల్కాపూర్: గ్రామంలో విగ్రహదాతలు టీఆర్ఎస్ మండల నాయకుడు పోలేపల్లి రంజిత్‌రెడ్డి,మాధవి, రాంరెడ్డిసంధ్య, మోహన్‌రెడ్డి రమాదేవిలు పూజలు నిర్వహించారు. ఇనుగాల నిరంజన్‌రెడ్డిరాధ దంపతులు పూజలు నిర్వహించారు.

పల్లగుట్ట: విగ్రహదాతలు ఎంపీటీసీ సభ్యురాలు చిర్ర ఎల్లమ్మరాజమౌళి, చిర్ర నాగరాజు,రమేశ్, చిర్ర వంశి, సురేశ్, కల్యాణ్, కుమార్‌లు పూజల్లో పాల్గొన్నారు.

కృష్ణాజీగూడెం: అర్చకులు అంజయ్యశర్మ మంత్రాల నడుమ విగ్రహదాత పుట్టకిరన్‌రెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. సర్పంచ్ చేరాలు, ఎంపీటీసీ ఇసాక్,ఉపసర్పంచ్ శ్రీను, ప్రశాంత్, మతిన్, రాహుల్ పాల్గొన్నారు.

రఘునాథపల్లి: మండల వ్యాప్తంగా వినాయక చవితి పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. శుక్రవారం ఊరూరా వీధివీధిన వినాయక విగ్రహాలను ప్రతిష్టించి విశేష పూజలు నిర్వహించారు. రఘునాథపల్లి, ఇబ్రహీంపూర్‌లో వేద పండితులు మురళీధరచార్యులు మంత్రోచ్ఛరణాల మధ్య వినాయకులను ప్రతిష్టించారు.

వినాయక ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉత్సవ కమిటీలు జాగ్రత్తలు తీసుకోవాలని డీసీపీ తెజావత్ వెంకన్న సూచించారు. శనివారం మండల కేంద్రంలోని వినాయక మండపాలను పరిశీలించి ఆయన యువకులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రశాంతంగా గణపతి ఉత్సవాలు జరుపుకోవాలని శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే సహించబోమన్నారు. సాయంత్రం భక్తి పాటలు మాత్రమే పెట్టాలని, రాత్రి 10 గంటల తర్వాత మైకులు పూర్తిగా బంద్ పెట్టాలన్నారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

జఫర్‌గఢ్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాలలో వాడ వాడల్లో బొజ్జ గణపయ్యలు శుక్రవారం సాయంత్రం కొలువుదీరాయి. ప్రతి ఏడాది తొమ్మిది రోజుల పాటు నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలను ఈ సారి కూడా ఘనంగా నిర్వహించేందుకు గాను ముందుగానే నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వివిధ రూపాల్లో ఉన్న వినాయక విగ్రహాలు వాడ వాడల ప్రతిష్టించడంతో పండుగ వాతవరణం నెలకొంది. కాగా రాత్రి వేళల్లో భక్తులు భజనకీర్తనలతో వినాయకున్ని కొలుస్తూ ప్రత్యేక పూజలు చేస్తున్నారు. కార్యక్రమాల్లో చిన్నారుల నుంచి మొదలు కొని పెద్దల వరకు పాల్గొన్నారు. కాగా కూనూర్‌లో మహేశ్‌బాబు ఫ్యాన్స్ వారు మట్టి గణనాథుడిని ప్రతిష్టించారు.

ఆరేళ్లుగా మట్టి వినాయక విగ్రహ ప్రతిష్టాపన

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లిలో శ్రీసిద్ధి బుద్ధి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమవంతు బాధ్యతగా గత ఆరేళ్లుగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం వినాయక చవితి పర్వదినం సందర్భంగా గణనాథుడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఎలక్ట్రో హోమియోపతి వైద్యుల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మారెడుపాక ఉమాశంకర్ మాట్లాడారు. పూజలలో అర్చకులు జోష్యం నాగరాజుశర్మ, డాక్టర్ మారెడుపాక వెంకట్రాంనర్సయ్య, కర్నె రమేష్, కార్తీక్,నాగేష్, వెంకటేష్, సాయి, వినయ్, అమర్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

మండపాలను పరిశీలించిన డీసీపీ

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన మండపాలను డివిజన్ కేంద్రంలో డీసీపీ వెంకన్న శనివారం సాయంత్రం పరిశీలించారు. అనంతరం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక ఉత్సవ కమిటీ బాధ్యులతో మాట్లాడారు. ఆయన వెంట సీఐ రావుల నరేందర్, పీఏసీఎస్ చైర్మన్ గట్టు రమేష్‌గౌడ్ తదితరులున్నారు.

రిజర్వేషన్ల కోసం పోరు కొనసాగించాలి

జఫర్‌గఢ్: ఎస్ఎస్‌టీ రిజర్వేషన్ల పునరుద్ధరణ కోసం గొల్లకురుమ విద్యార్థులు పోరు సాగించాలని గొల్లకురుమల స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు వెంకటేశ్‌యాదవ్ కోరారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం జరిగిన సమావేశానికి సంఘం మండల అధ్యక్షుడు నూకల అయిలయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ గొల్లకురమ విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. సెప్టెంబర్ 10న గొల్లకురుమ విద్యార్థుల పోరుబాట కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ పోరు యాత్రకు ముఖ్యఅతిథులుగా కంచ అయిలయ్యతో పాటు తదితర నేతలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసే వరకూ పోరాటం

జఫర్‌గఢ్: రాష్ట్రంలో అమలులో ఉన్న నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసే వరకు జాక్టో పోరాటం సాగిస్తుందని జాక్టో జిల్లా నేత టీడీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌అలీం పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ 2004 నుంచి అమలులో ఉన్న నూతన పెన్షన్ విధానం ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరుగుతున్నదన్నారు. ఇందుకోసం 19 ఉపాధ్యాయ సంఘాల నేతృత్వంలో ఏర్పడిన జాక్టో ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 28న జనగామ జిల్లా కేంద్రంలో నల్లబ్యాడ్జిలతో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

శ్మశానవాటిక నిర్మాణ పనులు ప్రారంభం

జఫర్‌గఢ్: కూనూర్ గ్రామంలో ఉపాధి పథకం ద్వారా చేపట్టిన శ్మశాన వాటిక నిర్మాణ పనులను సర్పంచ్ గడ్డం లత శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శ్మశాన వాటిక నిర్మాణం కోసం ఉపాధి హామీ ద్వారా రూ.10 లక్షలు మంజూరయిట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఇంజినీరింగ్ అధికారి కిరణ్‌కుమార్, గడ్డం ధనుంజయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్స్ యూనియన్ మండల కమిటీ

లింగాలఘణపురం: మండలంలోని ఆటో డ్రైవర్స్ యూనియన్ ఎన్నికలను శనివారం నెల్లుట్ల దుర్గామాత ఆలయం సమీపంలో నిర్వహించారు. మండల కమిటీ అధ్యక్షుడిగా నల్ల మల్లయ్య (నెల్లుట్ల), ప్రధానకార్యదర్శిగా తుంగ నర్సింగరావు (కొత్తపల్లి), కార్యదర్శులు సంగి ఎల్లయ్య (గుమ్మడవెల్లి), కోశాధికారిగా ముచ్చపాటి వెంకన్న (నేలపోగుల), కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికల్లో జేరుపోతుల కుమార్, శ్రీశైలం, అంజయ్య, గట్టయ్య తదితరులు ఉన్నారు.

కార్యదర్శి తొలగింపు

లింగాలఘణపురం: లింగాలఘణపురం విజయ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘంలో వేతన కార్యదర్శిగా పని చేస్తున్న ఏదునూరి వీరయ్య అక్రమాలకు పాల్పడడంతో తొలగించినట్లు చైర్మన్ కేమిడి వీర సాయి మల్లేశం శనివారం ఒక ప్రటకనలో తెలిపారు.

ధర్నాను విజయవంతం చేయాలి

లింగాలఘణపురం: కస్తూర్బా పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 28న టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఆకుల శ్రీనువాసురావు కోరారు. మండలంలోని బండ్లగూడెం కస్తూర్బా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ కార్యదర్శి అశోక్, సుధీర్‌రెడ్డి, సుజాత, పూర్ణ, రజినీదేవి, ఎలిజబెత్‌రాణి, శిరీష, సుజాత, స్వప్న, భాగ్యలక్ష్మి, కల్పన, అనిత, విజయలక్ష్మి, కళావతి, శైలజ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

మల్లంపల్లిని జీపీ చేయాలని ఎమ్మెల్యేకు వినతి

రఘునాథపల్లి: మండలంలోని కంచనపల్లి శివారులోని మల్లంపల్లిని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు శనివారం స్థానికులు వినతి పత్రం అందజేశారు. హన్మకొండలో ఎమ్మెల్యేను కలిసి గ్రామానికి దూరంగా ఉన్న మల్లంపల్లి అభివృద్ధి లేక అనేక సమస్యలతో కునారిల్లుతుందన్నారు. ప్రత్యేక జీపీగా చేస్తే అభివృద్ధి చెందుతుందన్నారు.

ఇంటర్వ్యూ

పత్తి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

అనురాధ, ఏఓ



చిల్పూరు:

ప్రశ్న: పత్తిలో పురుగు ఉధృతి ఎలా ఉంది?

జవాబు: పత్తి పంట పూత దశకు చేరింది. అక్కడడక్కడ తామర పురుగు ఆశిస్తున్నది.

ప్రశ్న: పురుగు నివారణపై అవగాహన కల్పిస్తున్నారా?

జవాబు: ఎప్పటి కప్పుడు ఏఈఓలు గ్రామాల్లోని రైతులకు అందుబాటులో ఉంటూ అవగాహన కల్పిస్తున్నారు. తల్లి పురుగులు ఆకుల అడుగు భాగంలోకి చేరి ఆకులను, పూల మొగ్గలను గీకి రసాన్ని పీలుస్తాయి. దీని నివారణకు మోనోక్రొటోఫాస్ 2ఎంఎల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

ప్రశ్న: గులాబి రంగు పురుగు ఆశిస్తున్నదా?

జవాబు: అక్కడక్కడ ఆశిస్తున్నది. ఈ పురుగు కనిపెట్టడానికి రైతులు చేనులో లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకుంటే ఫలితం ఉంటుంది. అదే విధంగా 200 లీటర్ల నీటిలో 200 ఎంఎల్ నువాన్, లీటరు వేపనూనె కలుపుకుని పిచికారిచేస్తే ఫలితం ఉంటుంది.


గట్ల సురేందర్, నీరజ, ఏటూరునాగారం


ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల, చిన్నబోయినపల్లి

ఎస్.రమ్య, హంటర్‌రోడ్, హన్మకొండ




సూరం రాజు, దేవన్నపేట, హసన్‌పర్తి మండలం


తోట రజిత సతీశ్‌కుమార్, రంగశాయిపేట, వరంగల్


కుంటమళ్ల ఈశ్వర్, పవన్‌కుమార్, హన్మకొండ


జి. బాలకృష్ణుడు, వెంకటాపురం, భద్రాచలం

పి.రాజేశ్, నర్సంపేట, వరంగల్ రూరల్



మట్టి గణపతికే.. జై

'ఎకో' గణపతికి అపూర్వ స్పందన

గణపతి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది ఉమ్మడి జిల్లాలోని ప్రజలు చాలా మట్టి గణపతికే జై కొట్టారు. ముఖ్యంగా తమ తమ ఇళ్లల్లో ఈసారి మట్టి బొమ్మలనే ప్రతిష్ఠించారు. ఎకో ఫ్రెండ్లీ గణేష్‌కు పూజలు చేసి పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించారు.


దీపక్, కౌశిక్ అండ్ ఫ్రెండ్స్, పోచమ్మమైదాన్, వరంగల్

కొండ శ్రీనివాస్, వీవర్స్ కాలనీ, జనగామ




కె.సాయికుమార్, తిరుమలగిరి, రేగొండ


ఆదెపు ప్రసన్న, దేవగిరిపట్నం, ములుగు


కుసుమ రాజేశ్, పెద్దపెండ్యాల


సిరిమళ్ల సాకేత,
మడికొండ, వరంగల్ అర్బన్


ఐ. సాత్విక్, కమలాపురం, మంగపేట


వడ్డేపల్లి భాస్కర్‌రావు, పరిమళ కాలనీ, హన్మకొండ


జి.అగస్త్య, విద్యానగర్ కాలనీ,
హన్మకొండ


విష్ణువందర్, గీసుకొండ,
వరంగల్ రూరల్


జనగామ : మట్టి గణపతితో చిన్నారులు


కె.వంశీకృష్ణ,
వడ్డేపల్లి, హన్మకొండ


మౌనిక, సరస్వతినగర్,
గోపాలపురం, హన్మకొండ


మౌనిక,
పాపయ్యపేట్ చమన్, వరంగల్



నిఖిల్,
కాజీపేట, వరంగల్


యు.అశోక్, తొర్రూరు,
మహబూబాబాద్


తాళ్ల రాకేష్, అనంతారం,
మహబూబాబాద్


పవన్‌కుమార్,
కట్కూర్, బచ్చన్నపేట


కొత్తపల్లి విశాల్,
బచ్చన్నపేట, జనగామ


ఎం.ప్రకాశ్, కొత్తపేట,
మహబూబాబాద్


పి.చంద్రశేఖర్, నాంచారి మడూరు,
తొర్రూరు, మహబూబాబాద్


పున్నం తరుణ్, నర్సింహులగూడెం,
నెల్లికుదురు, మహబూబాబాద్